RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 271 పేజీలు - 08 ఆదివారం 24 ఆగస్టు 2025

## అమెరికాలో ఘోర రోడ్డు ప్రమాదం

**- ఐదుగురు యాత్రికుల దుర్మరణం**

**తొలి అక్షరం/న్యూయార్క్,ఆగస్ట్ 23:** అమెరికాలోని న్యూయార్క్ సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. పెంబ్రోక్ శివారులో యాత్రికుల బస్సు బోల్తాపడడంతో ఐదుగురు దుర్మరణం చెందారు. పలువురు గాయపడడంతో హెలికాప్టర్లలో వారిని ఆస్పత్రికి తరలించారు. 50 మంది బస్సులో నయాగారా నుంచి న్యూయార్క్‌కు వెళ్తుండగా అదుపు తప్పి బోల్తాపడింది. ప్రయాణికులు సీటు- బెల్ట్ ధరించకపోవడంతో త్వరగా బయటకు తీసి ఆస్పత్రికి తరలించారు. సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. భారత్, చైనా, ఫిలిప్పీన్స్‌కు చెందిన యాత్రికులు నయాగారా జలపాతం అందాలను వీక్షించి వస్తుండగా ఈ ప్రమాదం చోటు-చేసుకుంది. భారీగా ట్రాఫిక్ జామ్ కావడంతో క్రేన్ సహాయంతో వాహనాన్ని పక్కకు తొలగించారు. ఈ ఘటన న్యూయార్క్ గవర్నర్ క్యాథీ హోచుల్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పోలీసులు, రెస్క్యూ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు.




## స్థానిక ఎన్నికల నిర్వహణకు

# ప్రభుత్వం ఓకే..!!

- తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం నిర్ణయం
- తెలంగాణలో స్థానిక సమరం...
- బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ సరికొత్త వ్యూహం!
- రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉన్న బీసీ రిజర్వేషన్ల సవరణ బిల్లు
- బిల్లు ఆమోదం ఆలస్యమవుతున్నందున ప్రత్యామ్నాయ మార్గం ఎంపిక
- 42 శాతం సీట్లను బీసీలకు కేటాయించాలని కాంగ్రెస్ నిశ్చయం





**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్ట్23:** తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై నెలకొన్న సందిగ్ధతకు రాష్ట్ర ప్రభుత్వం తెరదించింది. బీసీ రిజర్వేషన్ల బిల్లు రాష్ట్రపతి ఆమోదం కోసం పెండింగ్‌లో ఉన్నప్పటికీ, ఎన్నికల ప్రక్రియను ముందుకు తీసుకెళ్లాలని నిర్ణయించింది. ఈ క్రమంలో, అధికార కాంగ్రెస్ పార్టీ తన తరఫున పోటీ చేసే అభ్యర్థుల్లో 42 శాతం సీట్లను బీసీ వర్గాలకు కేటాయించి ఎన్నికల బరిలోకి దిగనుంది.రాష్ట్రంలో బీసీలకు రిజర్వేషన్లు పెంచుతూ ప్రభుత్వం రూపొందించిన బిల్లు ప్రస్తుతం రాష్ట్రపతి పరిశీలనలో ఉంది. ఈ ప్రక్రియకు మరింత సమయం పట్టే అవకాశం ఉండటంతో, ఎన్నికలను ఆలస్యం చేయడం సముచితం కాదని ప్రభుత్వం భావించింది. ఈ నేపథ్యంలో, చట్టపరమైన ఆమోదం కోసం వేచి చూడకుండా పార్టీ స్థాయిలో రిజర్వేషన్లను అమలు చేసి ప్రజాతీర్పు కోరాలని నిర్ణయించింది.ఈ నిర్ణయంతో, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పోటీ చేసే స్థానాల్లో 42 శాతం టికెట్లను బీసీ అభ్యర్థులకే కేటాయించనుంది. బీసీలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూనే, ఎన్నికల ప్రక్రియను సకాలంలో పూర్తి చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ ప్రత్యామ్నాయ మార్గాన్ని ఎంచుకుంది.గాంధీ భవన్‌లో కాంగ్రెస్ పీఏసీ, టీపీసీసీ అడ్వైజరీ కమిటీ సమావేశమైంది. ఈ సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికలు, జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఎన్నికల వ్యూహంపై చర్చించినట్లు సమాచారం.



## మాదేశ ప్రయోజనాలే మాకు ముఖ్యం

### ట్రంప్ ఆంక్షలపై జైశంకర్ రియాక్షన్

- మీకు సమస్య ఉంటే మా ఉత్పత్తులు కొనకండి
- పాక్, అమెరికాల బంధంపైనా కామెంట్స్
- ట్రంప్ సుంకాలపై జైశంకర్ ఘాటు వ్యాఖ్యలు
- ఢిల్లీలో జరిగిన సదస్సులో పాల్గొన్న జైశంకర్




## రాబోయే ఐదేళ్లలో 5 యూనికార్న్‌లు సృష్టించాలి

- అంతరిక్ష రంగంలో 'ప్రైవేట్'కు ప్రధాని మోదీ భారీ టార్గెట్
- ప్రస్తుతం ఐదుగా ఉన్న రాకెట్ ప్రయోగాలను ఏటా 50కి పెంచాలని సూచన
- గత 11 ఏళ్ల సంస్కరణలతో 350 స్టార్టప్‌లు వచ్చాయన్న ప్రధాని
- సామాన్యుడి జీవితాన్ని స్పేస్ టెక్నాలజీ సులభతరం చేస్తోందని వెల్లడి




## 12 మంది సీఎంలపై క్రిమినల్ కేసులు

- సీఎం రేవంత్‌రెడ్డిపై 89 కేసులు
- స్టాలిన్‌పై 47.. చంద్రబాబుపై 19
- ఎన్నికల అఫిడవిట్ల ఆధారంగా వెల్లడించిన ఏడీఆర్



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,ఆగస్టు 23:** దేశంలోని 30 మంది ముఖ్యమంత్రుల్లో 12 మంది తమపై క్రిమినల్ కేసులున్నాయని ప్రకటించారు. దీనికి సంబంధించి అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రీఫామ్స్ (ఏడీఆర్) సంస్థ వెల్లడించింది. తనపై 89 కేసులున్నాయని సీఎం రేవంత్ రెడ్డి మిగతాది 2లో...

## సిరిసిల్ల కార్మికులను ఆదుకోండి

**రూ.35.48 కోట్ల బ్యాక్ బిల్లింగ్ బకాయిలు మాఫీ చేయండి**

**డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు కెటిఆర్ లేఖ**

**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్ట్23:** సిరిసిల్లలోని పవర్ లూమ్ కార్మికులు ఎదుర్కొంటున్న తీవ్ర ఆర్థిక సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. పవర్ లూమ్ కార్మికులపై పడుతున్న రూ.35.48 కోట్ల బ్యాక్ బిల్లింగ్ బకాయిలను మాఫీ చేసి, వారికి రావాల్సిన రూ.101.77 కోట్ల విద్యుత్ సబ్సిడీని వెంటనే విడుదల చేయాలన్నారు. ఈ మేరకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు లేఖ రాశారు. సిరిసిల్ల ప్రాంతం పవర్ లూమ్ పరిశ్రమకు ప్రసిద్ధి చెందిందని, ఇక్కడ సుమారు 25 వేల పవర్ లూమ్‌లు నడుస్తున్నాయని లేఖలో కేటీ-ఆర్ వివరించారు. మారిన మార్కెట్ పరిస్థితులతో బతకలేక ఆత్మహత్యలే శరణ్యం అనుకున్న సిరిసిల్ల నేతన్నల తలరాత మార్చేందుకు తమ హయాంలో బతుకమ్మ చీరల పథకం తీసుకొచ్చామన్నారు. బతుకమ్మ చీరల ఆర్డర్ తో సిరిసిల్ల నేతన్నలకు చేతినిండా పని దొరకడంతో పాటు స్థిరమైన ఆదాయం లభించిందని తెలిపారు. మిగతాది 2లో...






## ధర్మస్థల వ్యవహారం అంతా ఉత్తిదే

- అబద్దాలతో బురిడీ కొట్టించిన ముసుగు వ్యక్తి
- -తవ్వకాలతో పోలీసులను పరుగెత్తించిన భీమా
- అబద్ధమనిచెప్పడంతో అరెస్ట్ చేసిన సిట్

## బ్యాట్ దొంగతనం కోసం వెళ్లి.. అడ్డుకున్న సహస్రను చంపేసిన బాలుడు

**వివరాలు వెల్లడించిన సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి**

**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్ట్23:** ఓటీటీలో క్రైమ్ వెబ్ సిరీస్‌లు చూసి.. పక్కాగా ప్లాన్ చేసి.. ఎనిమిదేండ్ల సహస్రను పదో తరగతి విద్యార్థి అత్యంత దారుణంగా కత్తితో పొడిచి చంపిన సంగతి తెలిసిందే. ఒక్క బ్యాట్ కోసమే ఆ బాలికను చంపినట్లు- నిందితుడు పోలీసుల విచారణలో అంగీకరించినట్లు- సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి ఇవాళ వెల్లడించారు. అయితే సహస్ర హత్యకు కారణమైన బ్యాట్‌ను పోలీసులు మీడియా ముందు ప్రదర్శించారు. మిగతాది 2లో...



## తక్షణం యూరియా సరఫరా చేయండి

**ఆర్ఎఫ్‌సిఎల్ సీఈఓ అలోక్ సింగాల్ తో తుమ్మల**




## 5 లక్షలతో ఇంటి నిర్మాణం అసాధ్యం

- కనీసం 12 లక్షలకు పథకం పెంచాలి
- మంత్రి పొంగులేటితో ఈటెల రాజేందర్ భేటీ
- మల్కాజిగిరి సమస్యలపై చర్చ

**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్ట్23:** బిజెపి ఎంపిలు అయినప్పటికీ.. రాష్ట్ర అభివృద్ధి కోసం అవసరమైన అనుమతులు, నిధులు ఇవ్వాలని కేంద్రాన్ని కోరుతున్నామని మల్కాజ్‌గిరి ఎంపి ఈటెల రాజేందర్‌అన్నారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపు విషయంలో ఆయన శనివారం సచివాలయంలో గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ..మిగతాది 2లో...



# తక్షణం యూరియా సరఫరా చేయండి

## ఆర్‌ఎఫ్‌సిఎల్ సీఈఓ అలోక్ సింగాల్‌తో తుమ్మల




తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్ట్23: రాష్ట్రానికి ఆర్ఎఫ్‌సిఎల్ నుండి రావలసిన యూరియా కోటాలో ఇంకా 62,473 మెట్రిక్ టన్నులు అందలేదని ఎండీ దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్రానికి సరఫరా ఆలస్యమవ్వడంతో రైతాంగం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారని మంత్రి తెలిపారు. రైతుల పంటలపై ప్రతికూల ప్రభావం పడకముందే, రాష్ట్రానికి రావాల్సిన యూరియా సమయానికి అందేలా చర్యలు తీసుకోవాలని మంత్రి కోరారు. రావాల్సిన యూరియా కోటా మొత్తాన్ని పూర్తిగా సరఫరా చేయాలని మంత్రి స్పష్టం చేశారు. ముందుగా కనీసం 50 శాతం యూరియాను ఈ వారంలోనే పంపేలా చూడాలని ఆయన సూచించారు. రైతులకు అసౌకర్యం కలగకుండా ఎరువుల పంపిణీ తక్షణమే జరగాలని మంత్రి స్పష్టం చేశారు. దీనికి స్పందించిన ఎఈర ఎండి, రాష్ట్రానికి కావలసిన యూరియాను త్వరలోనే సరఫరా చేస్తామని హామీ ఇచ్చారు. రైతుల అవసరాలను తీర్చడానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని ఆయన భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో ప్రస్తుతం 42 వేల మెట్రిక్ టన్నులు యూరియా అందుబాటులో ఉందని, ఈ రోజు మరో 6543 మెట్రిక్ టన్నుల యూరియా రానుందని మంత్రి తెలిపారు. అలాగే ఈ నెల చివరి వరకు వివిధ తేదీలలో మరో 37,877 మెట్రిక్ టన్నుల యూరియా వచ్చే అవకాశం ఉందని తుమ్మల అన్నారు. యూరియా సరఫరా కోసం ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతున్నామని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఈ సందర్భంగా మంత్రి తుమ్మల పేర్కొన్నారు. సచివాలయంలో వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆర్ఎఫ్‌సిఎల్ సీఈఓ అలోక్ సింగాల్ మరియు ఎన్ఎఫ్ఎల్ తెలంగాణసేల్స్ మేనేజర్, రాజేశ్ తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి యూరియా కొరతపై వారితో చర్చించారు.

# మాదేశ ప్రయోజనాలే మాకు ముఖ్యం



తొలి అక్షరం/న్యూఢిల్లీ,ఆగస్ట్23: రష్యా నుంచి చమురు కొనుగోలు చేయొద్దంటూ భారత్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అదనపు సుంకాలు విధించడంపై భారత విదేశాంగ శాఖ మంత్రి ఎస్.జైశంకర్ ఘాటుగా స్పందించారు. భారత్ నుంచి చమురు, రిఫైన్డ్ ఉత్పత్తులు కొనుగోలుపై ఏదైనా సమస్యలు ఉంటే ఇక్కడి ఉత్పత్తులు కొనుగోలు చేయాల్సిన అవసరం లేదని అన్నారు. వ్యాపార అజెండాతో సాగుతున్న అమెరికా యంత్రాంగానికి మద్దతిస్తున్న కొన్ని దేశాలు ఇతరులపై నిందలు వేసే ప్రయత్నాలు చేయడం హాస్యాస్పదమని అన్నారు. ప్రస్తుత అమెరికా అధ్యక్షుడిలా విదేశాంగ విధానాన్ని ఇంత బహిరంగంగా నిర్వహించిన ఏ అధ్యక్షుడిని గతంలో చూడలేదన్నారు. వాణిజ్య అంశాలతో పాటు- వాణిజ్యేతర వ్యవహారాలకు టారిఫ్‌లు వినియోగిస్తుండటం కొత్తగా ఉందని ఉన్నారు. ఒక్క భారత్‌తోనే కాకుండా ప్రపంచంలోని చాలా దేశాలతో ఆయన డీల్ చేస్తున్న విధానం ఇలాగే ఉందన్నారు. వాణిజ్య సుంకాలను 50 శాతానికి పెంచుతున్నట్టు- ట్రంప్ ప్రకటించడానికి ముందు రష్యా చమురు అంశం గురించి అమెరికాతో తామెలాంటి చర్చలు జరపలేదని ఎనకానిక్ -టైమ్ ఆధ్వర్యంలో ఢిల్లీలో జరిగిన వరల్డ్ లీడర్స్ ఫోరం సదస్సులో జైశంకర్ తెలిపారు. భారత్-అమెరికా మధ్య వాణిజ్య చర్చలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయని చెప్పారు. భారత్‌తో ఘర్షణపూరిత వాతావరణాన్ని కొనసాగిస్తున్న వేళ.. పాకిస్థాన్-అమెరికా మధ్య స్నేహం ఇటీవల పెరుగుతున్నట్లు- కనిపిస్తోన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆ రెండు దేశాల సంబంధాలపై విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆ రెండు దేశాలకూ ఓ చరిత్ర ఉందని, గతాన్ని విస్మరించిన చరిత్ర కూడా వారిదేనన్నారు. ఈ సందర్భంగా ఒసామా బిన్ లాడెన్‌ను హతమార్చిన ఘటనను ఉటంకిస్తూ.. అమెరికా సైన్యం అబోటాబాద్‌లో జరిపిన ఆపరేషన్‌ను గుర్తుచేశారు. ఆ రెండు దేశాలకు పరస్పర చరిత్ర ఉంది. అంతేకాదు.. గతాన్ని విస్మరించిన చరిత్ర కూడా వారిదే. ఇటువంటివి మనం చూడటం కొత్తమీ కాదు. ఇదే అమెరికా సైన్యం అబోటాబాద్ వెళ్లి ఎవర్ని గుర్తించిందో మనందరికీ తెలుసు' అని జైశంకర్ పేర్కొన్నారు. వరల్డ్ ట్రేడ్ సెంటర్‌పై సెప్టెంబర్ 11నాటి దాడికి సూత్రధారి బిన్ లాడెన్‌ను అమెరికా మట్టుపెట్టిన విషయాన్ని పరోక్షంగా ప్రస్తావిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. పలు దేశాల సైన్యాలు ఏవిధంగా పని చేస్తున్నాయనే విషయంపై జై శంకర్ మాట్లాడుతూ.. కొన్ని దేశాలు అవకాశవాద రాజకీయాలపై దృష్టి పెట్టినప్పుడు.. అవి అలా చేస్తూనే ఉంటాయి. అందులో కొన్ని వ్యూహాత్మకంగా లేదా ఇతర ప్రయోజనాల కోసం ఉండవచ్చని అన్నారు. ఇలాంటివి చూస్తున్నప్పుడు అమెరికాతో మనకు ఉన్న బలమైన సంబంధాలు ఏంటీ- ఏవి ముఖ్యమైనవనే అంశాలపైనా భారత్ దృష్టి సారిస్తుందన్నారు.మరోవైపు అమెరికా కోసమే తాము ఉగ్రవాదులను పెంచి పోషించామంటూ పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ ఇటీవల అంగీకరించిన విషయం తెలిసిందే. పహల్గాం దాడి తర్వాత భారత్‌తో నెలకొన్న ఉద్రిక్తతలపై ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన ఆయన.. పశ్చిమదేశాల కోసమే మూడు దశాబ్దాల పాటు- తాము చెత్త పనులన్నీ చేస్తున్నామని అన్నారు. దానివల్ల చాలా ఇబ్బందులు పడ్డామని, చివరకు అది పొరబాటు- అని అర్థమైందన్నారు. ఈ క్రమంలోనే పాక్ సైన్యాధికారి ఇటీ-వల రెండుసార్లు వాషింగ్టన్‌లో పర్యటించడం, తదనంతరం ట్రంప్ యంత్రాంగం పాక్‌పై సానుకూల ధోరణి అవలంబించడం ఆ రెండు దేశాల సాన్నిహిత్యాన్ని స్పష్టం చేస్తోంది.

# ధర్మస్థల వ్యవహారం అంతా ఉత్తిదే

తొలి అక్షరం/బెంగళూరు,ఆగస్టు 23: ధర్మస్థల వ్యవహారం అంతా తూచ్ .. అన్నట్లుగా తయరయ్యింది. కర్ణాటకలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ధర్మస్థల సామూహిక మృతదేహాలు ఖననం కేసు కీలక మలుపు తిరిగింది. వందలాది మృతదేహాలను స్వయంగా తన చేత్తోనే ఖననం చేశానని ఫిర్యాదు చేసిన మాస్క్ మ్యాన్ భీమా అసలు రంగు బయటపడింది. పారిశుద్ధ్య కార్మికుడు ఇన్నాళ్లూ చేసిన ఆరోపణలు బూటకమేనని సిట్ అధికారుల దర్యాప్తులో తేలింది. తప్పుడు సమాచారం ఇచ్చి ప్రభుత్వాన్ని, ప్రజలను తప్పుదోవ పట్టించిన మాస్క్ మ్యాన్‌ను సిట్ అధికారులు అరెస్టు చేశారు. ధర్మస్థల ఆలయ పరిసరాల్లో సుమారు 100కు పైగా మృతదేహాలను ఖననం చేశానంటూ భీమా 15 రోజులుగా ఆడుతున్న నాటకానికి సిట్ బృందం తెరదించింది. మాయమాటలతో వ్యవస్థను నమ్మించి విచారణలో పదేపదే తన వాదనలు మార్చిన భీమా చివరకి ఏమీ తెలియదని చేతులు ఎత్తేశాడు. దీంతో ప్రణబ్ మహంతి నేతృత్వంలోని సిట్ బృందం పారిశుద్ధ్య కార్మికుడు భీమాను అదుపులోకి తీసుకుంది. ఇంత డ్రామా ఆడటానికి కారణాలేంటని రాబట్టేందుకు సిట్ ప్రయత్నాలు మొదలుపెట్టింది. విచారణ అనంతరం భీమాను కోర్టులో హాజరు పరచనున్నారు. ఈ కేసులో మరో కీలక వ్యక్తి అయిన బెంగళూరుకు చెందిన సుజాత భట్‌పైనా విచారణ కొనసాగుతోంది. ఆమె, తన కుమార్తె అనన్య భట్ 2003లో ధర్మస్థలలో అదృశ్యమైందని ఫిర్యాదు చేసింది. కానీ, తాజాగా ఆమె ఆ ఆరోపణలను తిరస్కరించింది. దీంతో సుజాతను కూడా పోలీసులు అదుపులోకి తీసుకునే అవకాశాలు ఉన్నాయి. ధర్మస్థల శైవ క్షేత్రంలో పారిశుద్ధ్య కార్మికుడిగా పనిచేసిన భీమా అనే వ్యక్తి కొన్నాళ్ల క్రితం సంచలన ఆరోపణలు చేశాడు. 1995 నుండి 2014 మధ్య లైంగిక వేధింపులకు గురై హత్య చేయబడ్డ 100కు పైగా మహిళలు, పిల్లల మృతదేహాలను తాను పూడ్చిపెట్టానని.. 2014లో తమ కుటుంబంలోని ఓ యువతిని లైంగికంగా వేధించి హత్య చేశారని పోలీసులకు ఫిర్యాదు చేయడం దేశ వ్యాప్తంగా కలకలం చెలరేగింది. పశ్చాతాపం వెంటాడుతుండటంతోనే ఈ ఫిర్యాదు చేసినట్లు- భీమా వివరణ ఇచ్చుకున్నాడు. దీంతో ప్రభుత్వం దర్యాప్తు కోసం ప్రణబ్ మహంతి నేతృత్వంలోని సిట్ బృందాన్ని రంగంలోకి దింపింది. భీమా చెప్పిన ప్రకారం పలు చోట్ల సిట్ అధికారులు తవ్వకాలు జరిపారు. కేవలం రెండు ప్రదేశాల్లోనే కొన్ని ఎముకలు కనిపించాయి. స్పష్టమైన ఆధారాలు లభించకపోవడంతో సిట్ అధికారులకు ఫిర్యాదుదారుడైన భీమా ఆరోపణలపై అనుమానం రేకెత్తింది. దీంతో లోతుగా దర్యాప్తు నిర్వహించగా ఆశ్చర్యకరమైన నిజాలు వెల్లడయ్యాయి. విచారణలో భీమా కూడా మాట మార్చాడు. వేరెవరో ఒక పుర్రె ఇచ్చి పోలీసులకు ఇమ్మన్నారని.. కోర్టులో పిటిషన్ కూడా వారే వేయించారని.. నేను 2014 నుంచి తమిళనాడులోనే ఉన్నానని అతడు పేర్కొనడంతో సిట్ అధికారులకు దిమ్మతిరిగి పోయింది. దీంతో ఇదంతా డ్రామాగా గుర్తించి భీమాను అరెస్టు చేశారు. అతడు అబద్ధాలు చెప్పి, ప్రజలను తప్పుదోవ పట్టించారని పేర్కొన్నారు. ఈ ఆరోపణలపై ఇప్పటికే అతడు మాట మార్చిన సంగతి తెలిసిందే. తప్పుడు సమాచారంతో ప్రభుత్వాన్ని, ప్రజలను తప్పుదారి పట్టించాడన్న అభియోగాలపై భీమాను ప్రత్యేక దర్యాప్తు బృందం అధికారులు అదుపులోకి తీసుకున్నారు. నిన్న రాత్రి నుంచి శనివారం తెల్లవారుజాము వరకు సిట్ ప్రధాన అధికారి ప్రణబ్ మొహంతీ అతడిని విచారించారు. మాయమాటలతో మొత్తం వ్యవస్థను నమ్మించి చివరికి ఏమీ తెలియదని చేతులు ఎత్తేశాడని ఈ దర్యాప్తులో విచారణ బృందం గుర్తించింది. దీంతో అతడిని అరెస్టు చేసింది. దక్షిణ కన్నడ జిల్లాలో ధర్మస్థల ప్రముఖ శైవ క్షేత్రం. కర్ణాటక ప్రజలతో పాటు- పొరుగు రాష్ట్రాల నుంచీ ఇక్కడికి భారీగా వస్తుంటారు. గతంలో అక్కడ పనిచేసి వెళ్లిపోయిన ఓ పారిశుద్ధ్య కార్మికుడు.. ఇటీవల సంచలన ఆరోపణలు చేయడంతో దేశమంతా ఉలిక్కిపడింది. ఇకపోతే ధర్మస్థల పుణ్యక్షేత్రంపై అనవసర ఆరోపలు చేయడం తగదని బీజేపీ నాయకులు శుక్రవారం నగరంలో ర్యాలీ చేపట్టారు. మాజీ ఎమ్మెల్యే గాలి సోమశేఖర్‌రెడ్డి నేతృత్వంలో నాయకులు, మహిళలు పెద్ద ఎత్తున ర్యాలీలో పాల్గొన్నారు.

# 5 లక్షలతో ఇంటి నిర్మాణం అసాధ్యం

(మొదటి పేజి తరువాయి)

కేంద్రం నుంచి ఎక్కువగా నిధులు రావాలని తాము కోరుకుంటామన అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో తమను సంప్రదించలేదని పేర్కొన్నారు. తమ దృష్టికి వచ్చిన కొందరు పేదల జాబితాను మంత్రికి అందించామని తెలిపారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పథకం కింద ఇంటి నిర్మాణం రూ.5 లక్షలతో పూర్తి కావడం లేదని, కనీసం రూ.12 లక్షలు ఇవ్వాలని కోరారు. నిర్మాణం పూర్తయిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను లబ్ధిదారులకు కేటాయించకపోవడంతో వాటిలో దొంగలు పడుతున్నారని అన్నారు. జవహర్‌నగర్‌లో మాజీ సైనికోద్యోగులకు సంబంధించిన భూముల్లో 30 ఏళ్ల క్రితం నిర్మించిన ఇళ్లను కూల్చడం సరికాదని ఈ-టె-ల స్పష్టం చేశారు. మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలోని డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపు, సమస్యలను పరిష్కరించడానికి బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ తాజాగా రాష్ట్ర మంత్రితో భేటీ- అయ్యారు. ఈ సందర్భంగా సెక్రటేరియట్‌లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కలిసిన ఆయన సమస్యలపై వివరణాత్మక చర్చ నిర్వహించారు. మల్కాజిగిరి ఎంపీ పరిధిలో పేదలకు కేటాయించాల్సిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో సమస్యలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. గతంలో తప్పిపోయిన పేదల జాబితాను మంత్రి పొంగులేటికి అందించినప్పటికీ, ఇప్పటివరకు కేటాయింపులు సక్రమంగా జరిగేవి లేవని, అలాటెమెంట్ ప్రక్రియ పూర్తి కాకపోవడంతో భూములు దొంగల పుటకు చేరుతున్నాయని చెప్పారు.అలాగే, ఐదు లక్షల రూ.లతో పేదవాడు ఇల్లు కట్టే పరిస్థితి కుదరదని, నిజానికి కనీసం 12 లక్షలుగా ఖర్చు ఉంటు-oదని ఈటల రాజేందర్ వివరించారు. జవహర్ నగర్‌లో ఉన్న భూములు ప్రభుత్వానికి సంబంధం లేకుండా, మాజీ డిఫెన్స్ అధికారులకు కేటాయించబడినందుకు విమర్శలు వ్యక్తం చేశారు. 30 ఏళ్లుగా ఉన్న ఇండ్లను కూల్చడం కరెక్ట్ కాదని, 60-80 గజాల భూముల్లో ఇళ్ళు నిర్మించినవారు కటిక పేదలే కాక ధనవంతులైనవారే కాదని అన్నారు. శ్రీధర్ బాబును కలిసే అవకాశం లేకపోవడంతో ఉఈ సమావేశం ఏర్పాటు- చేయలేకపోవడంపై బాధ వ్యక్తం చేశారు. ఇళ్ల నిర్మాణానికి కేంద్రం నేరుగా సహకరించక పోవడం, అవసరమైతే కేంద్రంతో చర్చలు చేస్తామనే వైపు ఆయన వెల్లడించారు. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య వ్యవహారాల్లో నియమాలు, బాధ్యతలపై కూడా ఈటల స్పష్టత ఇచ్చారు. రాష్ట్ర మంత్రులు బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరాన్ని గూర్చి, కేంద్రంపై మాత్రమే ఒత్తిడి చూపడం సరైనదా కాదని పేర్కొన్నారు. అంతేకాక, ఈటల రాజేందర్ ఉప రాష్ట్రపతి అభ్యర్థి కోసం పార్టీలు ఓట్ల కోసం అభ్యర్థన చేయాలని సూచించారు. ఈ భేటీ-, మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలోని పేదల ఇళ్ల సమస్యను పరిష్కరించడానికి కేంద్రం , రాష్ట్ర ప్రభుత్వాలు సరైన చర్యలు తీసుకునే దిశగా ముందడుగు కాగలదనే దృక్పథాన్ని ప్రసారం చేస్తుంది.

# రాబోయే ఐదేళ్లలో 5 యూనికార్న్‌లు సృష్టించాలి

## అంతరిక్ష రంగంలో 'ప్రైవేట్'కు ప్రధాని మోదీ భారీ టార్గెట్

తొలి అక్షరం/న్యూఢిల్లీ,ఆగస్ట్23: భారత అంతరిక్ష రంగంలో ప్రైవేట్ రంగం కీలక పాత్ర పోషించాలని, రాబోయే ఐదేళ్లలో కనీసం ఐదు యూనికార్న్‌లను సృష్టించాలని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. ప్రస్తుతం ఏడాదికి ఐదుగా ఉన్న రాకెట్ ప్రయోగాల సంఖ్యను 50కి పెంచే దిశగా కృషి చేయాలని ఆయన సూచించారు. శనివారం 'జాతీయ అంతరిక్ష దినోత్సవం' సందర్భంగా ప్రధాని వర్చువల్ విధానంలో దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు.గత 11 ఏళ్లలో అంతరిక్ష రంగంలో భారత్ సాధించిన విజయాలను ప్రధాని కొనియాడారు. “భారత అంతరిక్ష ప్రయాణం మన శాస్త్రవేత్తల ప్రతిభ, నూతన ఆవిష్కరణలకు నిదర్శనం” అని ఆయన అన్నారు. ఒకప్పుడు నిబంధనలతో వెనుకబడిన అంతరిక్ష రంగానికి తమ ప్రభుత్వం ప్రైవేటు భాగస్వామ్యం కల్పించడం ఒక వరంగా మారిందని, ఇది వరుస విజయాలకు కారణమైందని మోదీ వివరించారు. ప్రభుత్వ సంస్కరణల ఫలితంగానే ఈ రంగంలో 350కి పైగా స్టార్టప్‌లు వచ్చాయని తెలిపారు.అంతరిక్ష సాంకేతికత ఇప్పుడు ప్రభుత్వ పరిపాలనలోనూ భాగమైందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. “పంటల బీమా పథకాల కోసం శాటిలైట్ ఆధారిత అంచనాలు, మత్స్యకారులకు ఉపగ్రహాల ద్వారా సమాచారం, విపత్తుల నిర్వహణ, పీఎం గతి శక్తి మాస్టర్ ప్లాన్‌లో జియోస్పేషియల్ డేటా వాడకం వంటివి సామాన్యుడి జీవితాన్ని సులభతరం చేస్తున్నాయి” అని ఆయన వివరించారు.భవిష్యత్ ప్రణాళికల గురించి మాట్లాడుతూ, శాస్త్రవేత్తల కృషితో త్వరలోనే భారత్ 'గగన్‌యాన్' మిషన్‌ను ప్రయోగిస్తుందని, రాబోయే కాలంలో మన దేశం సొంతంగా అంతరిక్ష కేంద్రాన్ని (స్పేస్ స్టేషన్) కూడా నిర్మిస్తుందని మోదీ ధీమా వ్యక్తం చేశారు. అంతరిక్ష రంగంలో నూతన తరం సంస్కరణలను కొనసాగించేందుకు ప్రభుత్వానికి సంకల్పం ఉందని చెబుతూ, యువతకు అపార అవకాశాలు కల్పించే ఈ రంగం వృద్ధిలో పాలుపంచుకోవాలని ప్రైవేట్ సంస్థలను ప్రధాని ఆహ్వానించారు.

# బ్యాట్ దొంగతనం కోసం వెళ్లి.. అడ్డుకున్న సహస్రను చంపేసిన బాలుడు

(మొదటి పేజి తరువాయి)

ఇక ఆ బ్యాట్‌పై రెడ్ కలర్ గుర్తులో ఎంఆర్ఎఫ్ అని రాసి ఉంచారు. సహస్ర తమ్ముడు రెగ్యులర్‌గా ఈ బ్యాట్‌తో క్రికెట్ ఆడేవాడని, దాన్ని చోరీ చేయాలనే ఉద్దేశంతోనే సహస్ర ఇంటికి చోరీకి వెళ్లినట్లు పోలీసుల విచారణలో తేలిందని సైబరాబాద్ సీపీ తెలిపారు. కిచెన్‌లో ఉన్న బ్యాట్‌ను చోరీ చేసే క్రమంలో చిన్న అలజడి రేగడంతో.. సహస్ర అప్రమత్తమై ఎదురించింది. దీంతో ఆమెను బెడ్‌రూంలోకి తోసేసి కత్తితో 18 సార్లు పొడిచి చంపినట్లు- నిందితుడు ఒప్పుకున్నాడు. అయితే ఈ నేరాన్ని అంగీకరించేందుకు నిందితుడు.. రకరకాల కట్టుకథలు సృష్టించినట్లు- పోలీసులు తెలిపారు. చివరకు అతని ఇంట్లో ఉన్న రక్తపు మరకలతో కూడిన బట్టలు, కత్తి అతన్ని పట్టించాయన్నారు. మొత్తంగా తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర సంచలనం సృష్టించిన కూకట్‌పల్లి సహస్ర హత్య కేసు మిస్టరీ వీడింది. హత్య కేసు మిస్టరీని సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి వెల్లడించారు. సహస్రను చంపింది పక్కింటి పదో తరగతి బాలుడు అని తెలిపారు. సహస్ర హత్యకు గురైన రోజే తమకు అనుమానం వచ్చి బాలుడిని విచారించామని.. కానీ తనకేమీ తెలియదని అబద్ధం చెప్పాడన్నారు. నాలుగు రోజుల పాటు- అనేక మందిని విచారించామని.. అయితే ఓ పిల్లోడు క్లూ ఇచ్చాడని.. హత్య జరిగిన రోజు ఆగస్టు 18న ఉదయం 8:30-8:40 గంటల సమయంలో సహస్ర ఇంటి సమీపంలో నిందితుడు తచ్చాడుతూ కనిపించినట్లుగా పిల్లోడు సమాచారం ఇచ్చాడని.. దీంతో తమ అనుమానం బలపడిందన్నారు. అనంతరం బాలుడిని అదుపులోకి తీసుకుని విచారించగా నేరాన్ని అంగీకరించాడని చెప్పుకొచ్చారు. గత ఐదేళ్ల నుంచి నిందితుడు సరిగ్గా స్కూల్‌కు వెళ్లడం లేదని.. ఓటీటీలో క్రైమ్ సినిమాలు, మిస్టరీ సీన్లు చూడ్డాం. యూట్యూబ్‌లో క్రైమ్ థిల్లర్ మూవీలు చూడ్డాం అలవాటు- చేసుకున్నాడని.. ఎప్పుడూ స్కూల్ ఎగ్గొట్టి క్రికెట్ ఆడుతుంటాడని తెలిపారు. హత్య జరిగిన రోజు నిందితుడి ఇంట్లో తల్లి తప్ప అందరూ ఉన్నారని.. అదే రోజు తల్లి అడిగితే తనకేమీ తెలియదని అబద్ధం చెప్పాడన్నారు. చివరికి తనకేమీ తెలియదని ఒట్టు కూడా వేశాడని ఆమె తెలియజేసినట్లుగా పేర్కొన్నారు. అయితే రెండు నెలల క్రితం చేతిలో మొబైల్ చూసి.. ఇదెక్కడిది అని అడిగితే సమాధానం ఇవ్వలేదని తల్లి చెప్పినట్లుగా పోలీసులు తెలిపారు. ఇక హత్య చేసిన తర్వాత ఇంటి బయట కత్తి కడిగి.. లోపలికి వెళ్లి ప్యాంట్, టీ షర్ట్‌తోనే స్నానం చేసి అనంతరం ఆ బట్టలను వాషింగ్ మిషన్‌లో వేసేశాడని వివరించారు. అయితే తమకు అనుమానం ఇచ్చి నిందితుడి ఇల్లు తనిఖీ చేయగా ఒక లెటర్ దొరికిందని.. అది ఈ హత్య కోసం కాదని చెప్పారు. ఇక అదే రోజు కుందేల్ కూడా చనిపోయిం దని.. దాని స్టోరీ కూడా తమకు చెప్పాడని పేర్కొన్నారు. డాక్టర్ దగ్గరకు తీసుకెళ్లినా కుందేల్ బతకలేదని చెప్పినట్లుగా తెలిపారు. కేవలం సహస్ర తమ్ముడి బ్యాట్ నచ్చడంతో.. దాన్ని దొంగిలించాలని స్కెచ్ వేశాడని.. చోరీ చేస్తుండగా సహస్ర చూడడంతో చంపేశాడని పోలీసులు వివరించారు.

# సిరిసిల్ల కార్మికులను ఆదుకోండి

(మొదటి పేజి తరువాయి)

అయితే ప్రస్తుతం పవర్ లూమ్ యూనిట్లు- ఎదుర్కొంటున్న సమస్యలు కార్మికులను తిరిగి ఆత్మహత్యల వైపు నెడుతున్నాయని కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. కుటీర పరిశ్రమల కేటగిరీ కింద 50 శాతం విద్యుత్ టారిఫ్ సబ్సిడీ పొందుతున్న యూనిట్లు-, అవగాహన లోపంతో ఎస్-ఎస్ఐ యూనిట్లుగా మారడంతో ఇండస్ట్రీ 3 కేటగిరీ కిందకు వచ్చాయని కేటీఆర్ వివరించారు. హైకోర్టు ఆదేశాల మేరకు 127 ఎస్ఎస్ఐ యూనిట్లకు, అలాగే 191 ఇతర యూనిట్లకు మొత్తం రూ.35.48 కోట్లు- బ్యాక్ బిల్లింగ్ బకాయిలు పడ్డాయని తెలిపారు. స్థితిలో కార్మికులు లేరని, ఫలితంగా వారికి పవర్ లూమ్స్ నడపడం కష్టంగా మారిందన్నారు. పవర్ లూమ్స్‌కు ప్రభుత్వం నుంచి రావాల్సిన రూ.101.77 కోట్ల సబ్సిడీ విడుదల కాకపోవడంతో, సిరిసిల్ల కో-ఆపరేటివ్ ఎలక్ట్రిక్ సప్లయ్ సొసైటీ తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నదని కేటీఆర్ తెలిపారు. టీ-జీఎన్‌పీడీసీఎల్‌కు చెల్లించాల్సిన విద్యుత్ కొనుగోలు ఖర్చులను కూడా చెల్లిం చలేకపోతున్నదని వివరించారు. నేత కార్మికులను ఆదుకోవడానికి, వారి జీవనోపాధిని కాపా డటానికి ప్రభుత్వం వెంటనే స్పందించాలని కేటీఆర్ కోరారు. బకాయిలను మాఫీ చేసి, సబ్సిడీలను విడుదల చేసి నేతన్నల జీవితాల్లో వెలుగులు నింపాలని డిప్యూటీ సీఎం భట్టికు కేటీఆర్ విజ్ఞప్తి చేశారు.

# 12 మంది సీఎంలపై క్రిమినల్ కేసులు

(మొదటి పేజి తరువాయి)

ప్రకటించారు. తమిళనాడు సీఎం స్టాలిన్ తనపై 47 కేసులున్నాయని తెలపగా, ఆంధ్రప్రదేశ్ సీఎం నారా చంద్రబాబు నాయుడు తనపై 19 కేసులున్నాయని ప్రకటించారు. కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తనపై 13 కేసులున్నాయని తెలపగా, తనపై 5 కేసులున్నాయని జార?ండ్ సీఎం హేమంత్ సొరేన్ ప్రకటించారు.మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ పై 4, హిమాచల్ ప్రదేశ్ సుఖ్వీందర్ సింగ్‌పై 4, కేరళ సీఎం పినరాయి విజయన్‌పై 2, పంజాబ్ సీఎం భగవంత్ మాన్‌పై ఒక క్రిమినల్ కేసు ఉన్నట్లు ప్రకటించారు. కనీసం 10 మంది సీఎంలు తమపై హత్యాయత్నం, కిడ్నాపింగ్, లంచాలకు సంబంధించిన అత్యంత తీవ్రమైన నేరారోపణలు ఉన్నట్లు ప్రకటించారు. కనీసం ఐదేళ్ల శిక్షపడే కేసుల్లో అరెస్టై 30 రోజులు నిర్బంధంలో ఉంటే 31వ రోజు ప్రధానినైనా, ముఖ్యమంత్రినైనా, మంత్రులనైనా పదవుల్లోంచి తొలగించే బిల్లును కేంద్రం తీసుకొచ్చిన నేపథ్యంలో ఈ కేసుల వివరాలు బయటకు రావడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఎన్నికల సందర్భంగా ఆయా ముఖ్యమంత్రులు ప్రకటించిన అఫిడవిట్‌ల ఆధారంగా ఏడీఆర్ ఈ వివరాలు సేకరించింది.

# రామన్నపేట గల్స్ హై స్కూల్‌లో లీగల్ సర్వీసెస్ అవగాహన సదస్సు

**• హాజరైన జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ఎస్.శిరీష**



**తొలి అక్షరం/రామన్నపేట, ఆగస్టు 23:** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల నందు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గవ్వ జ్యోతి సమక్షంలో మండల న్యాయ సేవా అధికార సంస్థ రామన్నపేట అధ్వర్యంలో విద్యార్థులకి అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ఎస్.శిరీష హాజరయ్యారు. ఈ సమావేశం లో జడ్జీ మాట్లాడుతూ విద్యార్థులు చదువు తో పాటు చట్టాలపై అవగాహన ఉండాలని, బయట సమాజంలో బాలికల పట్ల ఎన్నో రకాల అగత్యాలు జరుగుతున్నాయి కాబట్టి ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యత, అవగాహన ముఖ్యం అని అన్నారు. విద్య హక్కు చట్టం, పోక్సో చట్టం, మాదక ద్రవ్యాలు, చెడు వ్యసనాలు, బాల కార్మికుల చట్టాలు, బాల్య వివాహాలు, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రామన్నపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎండీ మస్జిద్, ప్యానల్ లాయర్ బి.డేవిడ్, అడ్వకేట్ కునూరు శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు గవ్వ జ్యోతి, రామన్నపేట సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ డి. నాగరాజు, లీగల్ సెల్ సభ్యులు బత్తుల గణేష్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, కోర్టు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రామన్నపేటలో ఎక్స్ ప్రెస్ రైళ్ళను నిలపాలి

**• సిపిఎం ఆధ్వర్యంలో ఎంపీ చామలకు వినతి**



**తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 23:** రామన్నపేట రైల్వేస్టేషన్లో గతంలో మాదిరిగా ప్రధాన రైళ్లు అయిన నారాయణాద్రి, పలనాడు,డెల్టా, ఫలక్నామా ఎక్స్ ప్రెస్ రైళ్ళను ఆపి పరిసర మండల ప్రాంత ప్రయాణికుల సమస్య తీర్చాలని సిపిఎం ఆధ్వర్యంలో రామన్నపేటకు విచ్చేసిన స్థానిక ఎంపీ చామలి కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే వేముల వీరేశంకు వినతి పత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య మాట్లాడుతూ రామన్నపేట రైల్వేస్టేషన్లో ఇక్కడి ప్రాంత ప్రజలు అదేవిధంగా చౌటుప్పల్, వలిగొండ, ఆత్మకూర్, మోత్కూర్ పరిసర మండలాల ప్రజలు కేంద్రంగా చిరు వ్యాపారస్తులు ఉద్యోగస్తులు చేనేత కార్మికులు నిత్యం రైళ్లలో ప్రయాణిస్తూ ఉండే వారిని కరోనా సమయంలో ఎక్స్ప్రెస్ రైళ్లను నిలిపివేయడంతో వాటిని పునరుద్ధరించకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని వెంటనే రైల్వే అధికారులతో మాట్లాడి చొరవ చూపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు కందుల హనుమంతు, మండల కమిటీ సభ్యులు బావండ్లపల్లి బాలరాజు గొరిగె సోములు, పట్టణ శాఖ కార్యదర్శి మునికుంట్ల లెనిన్ శానకొండ వెంకటేశ్వర్లు గుండాల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 23:** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దాసరి మల్లేశం డిమాండ్ చేశారు. బిజెపి ఆలేరు మండల శాఖ ఆధ్వర్యంలో శనివారం ఆలేరు ఎమ్మార్వో ఆంజనేయులుకు ప్రజా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొలనుపాక గ్రామంలో వాగుపై బ్రిడ్జి నిర్మించాలని అదేవిధంగా గుండ్ల గూడెం రైల్వేగేటు వద్ద అండర్ బ్రిడ్జి ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి యూరియా ఇచ్చినప్పటికీ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల బ్లాక్ మార్కెట్ కు తరలించారని దీంతో ఎరువుల కొరత ఏర్పడిందన్నారు. రైతులకు పంట రుణమాఫీ పూర్తి స్థాయిలో చేయాలన్నారు. కెనాల్ కాలువలను పూర్తి చేసి రైతన్నలకు సాగునీరందించాలని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకపోవడం వల్ల గ్రామాల్లో అభివృద్ధి కుంటు పడ్డదని ఆవేదన వ్యక్తం చేశారు. అంతకుముందు స్థానిక సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కొలను పాక గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పూజారి కుమారస్వామి గౌడ్, జిల్లా కౌన్సిల్ నెంబర్ భోగ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శులు అంకిరెడ్డి శ్రీనివాస్, శేషత్వం అమరేందర్, వెంకటేష్, జిల్లా బీజేవైఎం అధికార ప్రతినిధి తీరాల శంకర్, నాయకులు రాజు, బైరి మహేందర్, కట్ట అమరేందర్ రెడ్డి, గడ్డం సందీప్, గిరిబోయిన పరుశరాములు, శివ, పృధ్వి, సంతోష్, రాజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఆలేరు కోపరేటివ్ బ్యాంక్ సొసైటీ ఉద్యోగి క్యాదరగల్ల మధుకి నివాళులర్పించిన టిపిసిసి కార్యదర్శి ఉపేందర్ రెడ్డి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 23:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు కోపరేటివ్ బ్యాంకులో గత కొన్ని సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న మధు శనివారం రోజు ఉదయం అనారోగ్యంతో మృతి చెందారు. ఇట్టి విషయాన్ని తెలుసుకున్న రాష్ట్ర టిపిసిసి కార్యదర్శి కోపరేటివ్ బ్యాంక్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉపేందర్ రెడ్డి ఆలేరు మండలం గోలనుకొండలోని మృతుని నివాసానికి విచ్చేసి మృతదేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యుల్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కోఆపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్ సాగర్ రెడ్డి, ఆలేర్ వైస్ ఎంపీపీ లావణ్య వెంకటేష్, గోలన్ కొండ గ్రామ శాఖ అధ్యక్షులు కృష్ణమూర్తి, కొల్లూరు గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీపాల్ రెడ్డి, దశరథ మాటూరి రవి, నాగరాజు రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి జర్నలిస్టుకు హెల్త్ కార్డులు మంజూరు చేయాలి

**• రామన్నపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎటెల్లి శ్రీనివాస్**




**తొలి అక్షరం/రామన్నపేట,ఆగస్టు 23:** అర్హులైన ప్రతి వర్కింగ్ జర్నలిస్టులకు హెల్త్ కార్డులు మంజూరు చేయాలని రామన్నపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎటెల్లి శ్రీనివాస్ ప్రభుత్వాన్ని కోరారు. శనివారం ఏర్పాటు చేసిన జర్నలిస్టుల కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్లు ఇవ్వాలని, రైల్వే పాస్ లలో రాయితీని కొనసాగించాలని కోరారు. అర్హులైన ప్రతి జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలతో పాటు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో గౌరవ అధ్యక్షులు ఎండి ఇబ్రహీం, గౌరవ సలహాదారులు భైరబోయిన రమేష్,బురుగు వెంకటేశం, లవణం చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి అప్పం చెన్నకేశవ్, కోశాధికారి శివరాత్రి రమేష్, ఉపాధ్యక్షులు ఎండి నజీమ్, నోముల శంకర్, సహాయ కార్యదర్శులు కేవీ. సుధాకర్ రాజు,దేవి రెడ్డి సత్తిరెడ్డి, ఆర్గనైజర్ కైరం కొండ సంతోష్, కార్యవర్గ సభ్యులు ఎం. డి. ఇర్ఫాన్, వీరమల్ల రమేష్,తలారి గణేష్ జంగిలి కోటి లింగం, తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ అగ్రనేత సురవరం మృతిపై కల్లూరి రామచంద్రారెడ్డి సంతాపం



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 23:** కార్మిక, కర్షక, తాడిత, పీడిత, అణగారిన వర్గాల ప్రజల గొంతుకగా నిలిచిన సుప్రసిద్ధ కమ్యూనిస్టు యోధుడు, సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి, మాజీ పార్లమెంటేరియన్ సురవరం సుధాకర్ రెడ్డి మృతి పేద ప్రజలకు తీరని లోటు అని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్రారెడ్డి అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా జాతీయ ప్రధాన కార్యదర్శిగా అనేక పోరాటాలకు నాయకత్వం వహించిన ఆయన నల్లగొండ లోక్‌సభ నియోజకవర్గం నుండి 1998, 2004 సంవత్సరాల్లో పార్లమెంటు సభ్యులుగా గెలుపొంది ప్రజా సమస్యలపై పార్లమెంటులో గొంతెత్తి గర్జించిన పోరాటయోధుడు అన్నారు. 2004 యుపిఎ ప్రభుత్వ హయాంలో కార్మిక శాఖ పార్లమెంటరీ స్థాయీ సంఘం చైర్మన్‌గా వ్యవహరించి అసంఘటిత కార్మికుల సంక్షేమ ముసాయిదా బిల్లును రూపొందించడంలో కీలక పాత్ర పోషించి కార్మిక పక్షపాతిగా దేశ చరిత్రలో నిలిచారని అభివర్ణించారు. ఐక్యరాజ్యసభ సాధారణ సమితి సమావేశాల్లో భారత పార్లమెంట్ తరుపున ప్రతినిధిగా పాల్గొన్న గొప్ప పార్లమెంటేరియన్ సురవరం సుధాకర్ రెడ్డి అని కొనియాడారు. సిపిఐ అగ్రనేత సురవరం సుధాకర్ రెడ్డి మరణం దిగ్భ్రాంతికి గురి చేసిందన్నారు. ఆయన మృతి పట్ల ప్రగాఢ సంతాపం తెలియజేస్తూ కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపారు.

# సిపిఐ అగ్రనేత సురవరం సుధాకర్ రెడ్డి మృతిపై కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి సంతాపం



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 23:** సిపిఐ అగ్ర నాయకులు, మాజీ పార్లమెంటు సభ్యులు సురవరం సుధాకర్ రెడ్డి మరణం పట్ల మునుగోడు శాసనసభ్యులు కోమటి రెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ప్రగాఢ సంతాపాన్ని తెలియచేశారు.నల్గొండ పార్లమెంట్ సభ్యునిగా రెండు పర్యాయాలు ఎన్నికైన కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి నల్గొండ జిల్లా ప్రజల్లో చెరగని ముద్ర వేసుకున్నారని అన్నారు.నిబద్దత గల నాయకునిగా దేశ రాజకీయాల్లో తన దైన ముద్ర వేసుకున్న గొప్ప నాయకున్ని కోల్పోయామని,వారి ఆత్మకు శాంతి చేకూరాలని,సుధాకర్ రెడ్డి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు.

# కాంగ్రెసు పార్టీ ప్రభుత్వం స్థానిక సంస్థలకు ఎన్నికలను నిర్వహిస్తారా? లేదా? ఏమిటో ప్రజలకు తెలపాలి

**• బిజెపి రాష్ట్ర నాయకులు నీరటి చంద్రమోహన్ డిమాండ్**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 23:** కాంగ్రెస్ పార్టీ పాలన ఏ విధంగా ఉందో ప్రజలు చూస్తున్నారు. స్థానిక సమస్తల ఎన్నికలు నిర్వహిస్తారా లేదా ప్రజలకు చెప్పాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకుడు నీరటి చంద్రమోహన్ డిమాండ్ చేస్తున్నారు. సర్పంచ్ల పదవి కాలం ఫిబ్రవరి 2024 కే ముగిసింది. ఎంపీటీసీ జెడ్పిటిసి పదవి కాలం జూన్ 2024 కే ముగిసింది. మున్సిపల్ పదవి సెప్టెంబర్ 2024 కే ముగిసింది. మరి ఈ ప్రభుత్వం ఎన్నికలు ఎందుకు నిర్వహించలేకపోతున్నారో చెప్పాలి.ఓటమి భయంతో కాంగ్రెస్ పార్టీ ఎన్నికలను నిర్వహించలేకపోతున్నారా అని ఆయన ప్రశ్నిస్తున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఆరు గ్యారెంటీల పేరుతో 420 ల 66 పథకాల హామీలతో కాలయాపన చేశారు. ప్రజలకు ఒరగబెట్టింది ఏమీ లేదని ఆయన అన్నారు. షారాజుపేటలో ఇప్పుడు ఎన్నికలు వచ్చినా భారతీయ జనతా పార్టీ సర్పంచిని గెలిపిస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.రాబోయే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో కూడా భారతీయ జనతా పార్టీ జెండా ఎగరేయడం ఖాయమని నీరటి చంద్రమోహన్ అన్నారు. ఎన్నికల ముందు హామీలు కురిపించారు. అమలు కానీ హామీలు కురిపించారు. కానీ ప్రజలకు పెట్టింది శూన్యమే గతంలో టిఆర్ఎస్ పాలన ఏ విధంగా అయితే ఉందో కాంగ్రెస్ పాలన కూడా అదే విధంగా నడుస్తుందని ఆయన అన్నారు.

# రామన్నపేట ప్రభుత్వ హాస్పిటల్ వంద పడకలుగా మారేనా?

**వంద పడకలు కలగా మిగిలేనా?**

**ప్రభుత్వ హాస్పిటల్‌లో ఆర్వో ప్లాంట్ ఓపెన్ చేసిన ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి**





**తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 23:** రామన్నపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్.ఓ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించి శుభాకాంక్షలు తెలియజేసి., రామన్నపేట మండలానికి సంబంధించిన ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన.,భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

# సురవరం సుధాకర్ రెడ్డి మృతదేహానికి నివాళులర్పించిన ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 23:** సీపీఐ అగ్రనేత నల్లగొండ మాజీ ఎంపీ సురవరం సుధాకర్ రెడ్డి అనారోగ్యంతో మృతి చెందారు. కేర్ హాస్పిటల్ కి వెళ్లి వారి పార్థివ దేహానికి భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు.

# గుండాలలో మహమ్మద్ మాలాన్ పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 23:** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మహమ్మద్ ఖలీల్ తల్లి మహమ్మద్ మాలాన్ కి ఇటీవల కాలికి సర్జరీ జరగడంతో వారి నివాసంకి వెళ్లి పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు మందడి రామకృష్ణారెడ్డి, నాయకులు గిరికత్తుల శ్రీనివాస్, మాదరబోయిన శ్రీనివాస్, మాదరబోయిన రామల్లు, మద్దుల బాల్ రెడ్డి, అనపర్తి బిక్షం, అన్నపర్తి కిష్టయ్య, పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో బియ్యం అందచేత

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 23:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం శనివారం రోజున ఆలేరు మున్సిపల్ కేంద్రంలో 4వ వార్డ్ లో రచ్చ సత్యనారాయణ ఇటీవల అనారోగ్యంతో చనిపోవడం జరిగింది.బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కిలోల బియ్యం వారి కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలేరు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎంఏ ఎజాస్,కాసుల భాస్కర్, బరిగే శ్రీనివాస్,ఎండీ షబ్బీర్, కంసాని మహేష్, గడ్డమీది సాయినాథ్, మొరిగాడి రాము,తదితరులు పాల్గొన్నారు.



# పల్లె పల్లెకు డివైఎఫ్ఐ





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 23:** యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం వెంకిర్యాల గ్రామంలో శనివారం రోజున డివైఎఫ్ఐ గ్రామంలో యువజన సర్వే నిర్వహించి అనంతరం గ్రామంలో రాఘవాపురం నుండి వెంకిర్యాల గ్రామానికి వచ్చే గుంతల మయమైన రోడ్డును పరిశీలించడం జరిగింది.రోడ్డు ప్రక్కన ఏర్పడిన గుంతలో ద్విచక్ర వాహనాలు, మనుషులను పడిపోకుండా కంప మండలను వేసి నిరసన వ్యక్తం చేశారు.

## జనహిత పాదయాత్ర కార్యక్రమంపై సమీక్ష సమావేశం

**- పాల్గొన్న టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ తో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పల్లె శ్రీనివాస్ గౌడ్**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 23:** వరంగల్ జిల్లా కాంగ్రెస్ ఆఫీస్ లో శనివారం రోజు రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ వరంగల్ లో చేపట్టబోతున్న జన హిత పాదయాత్ర కార్యక్రమం యొక్క సమీక్ష సమావేశం జరిగినది. వరంగల్ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు,జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, టీపీసీసీ జనరల్ సెక్రటరీలు పల్లె శ్రీనివాస్ గౌడ్, సత్యనారాయణ, దుద్దిల శ్రీను బాబు, పాల్గొన్నారు.

## బ్లీచింగ్ పౌడర్‌ను చల్లకుండ కవర్లలో పోస్తూ వృధా చేస్తున్న మున్సిపల్ సిబ్బంది



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 23:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరులో(పోచమ్మ వాడ) మురికి ప్రదేశాలను సురక్షితంగా ఉండేందుకు వాడే బీజింగ్ పౌడర్ ను మురికి ప్రదేశాలలో చల్లకుండా కవర్లలో పోస్తూ వృధా చేస్తున్న మున్సి పల్ సిబ్బంది.మురికి ప్రాంతాల్లో చల్లవలసింది ఇలా కవర్లలో నింపి దుర్వినియోగం చేస్తున్నారని ప్రజలు ఆరోపించారు.

## యూరియాను అతిగా వినియోగించి పంటను నష్టపోవద్దు అనారోగ్యాల పాలు కావద్దు

**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో ఆగస్టు 23:** జిల్లా రైతులందరికి వ్యవసాయ శాఖ నుండి విజ్ఞప్తి. జిల్లాకు ఇప్పటి వరకు 21,071.452. మెట్రిక్ టన్నుల యూరియ జిల్లాకు వచ్చిందని రైతులందరికీ వాళ్ళ పంటలకు మరియు వాళ్ళ అవసరాలనం బట్టి యూరియా అందించడం జరుగుతుందని, శనివారం ఇఫ్కో కంపెనీ నుండి ప్రభుత్వం వారు 112 మెట్రిక టన్నుల యూరియా అలాట్ చేశారని ప్రైవేట్ డీలర్ల కు 88 మెట్రిక్ టన్నులు అలాట్ అయిందని రేపు అనగా తేది.24.08.2025 న ఆర్.సి.ఎఫ్ కంపెనీ 112 మెట్రిక్ టన్నులు, ప్రైవేట్ డీలర్లకు 88 మెట్రిక్ టన్నులు అలాట్ అవుతుందని వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాకు వచ్చిన ప్రతి ఎరువులను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళి ఆమోదం తీసుకోని పంపిణీ చేయడం జరుగుతుందని కాబట్టి రైతులు అవసరానికి మించి యూరియాను కొనవద్దని మధ్య మధ్యలో నానో యూరియాను వాడాలని 500 ఎం.ఎల్ నానో యూరియా 50 కిలోల యూరియా బస్తా కు సమానమని,యూరియాను అధికంగా వాడడం వల్ల వాతవరణం కాలుష్యం, పీల్చే గాలి విషపూరిత మవుతుందని, ఆరోగ్యం దెబ్బ తింటుందని, ఎక్కువ మోతాదులో యూరియాను వాడడం వల్ల పంటకు పురుగుల ఉద్ధృతి మరియు రోగాలు వచ్చే అవకాశం ఉంటుందని వీటి నివారణకు మళ్ళీ పురుగు మందులను వాడవలసి ఉంటుందని దాని వలన మనుషుల యొక్క కంటి చూపు దెబ్బ తింటుందని, వెంట్రుకలు తెల్లగా అవుతాయని క్యాన్సర్ వచ్చే అవకాశం కూడ ఉందని కాబట్టి రైతులు ఈ విషయాలను దృష్టిలో ఉంచుకొని మోతాదుకు మించి ఎరువులను వాడవద్దని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

# వినాయక చవితి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 23:** నలుగుపిండి నుండి పార్వతి అమ్మ ఊపిరి పోయగ అవతరించినావు తల్లి మాటను శిరసావహించి మహాదేవుడుని ఎదిరించినావు పల్లె పట్నం జనులందరు నిను కొనియాడుతూ స్వాగతం సుస్వాగతం పలుకుతున్నారు.దివి నుండి బువికి రావయ్య ఓ గౌరీ తనయా పూలు మామిడి తోరణాలతో అలంకరించి కుడుములు ఉండ్రాళ్ళు నైవేద్యముగా పెట్టామయ్యా రావయ్య ఓ గణపయ్య. విఘ్నలకు అధిపతివి నీవయ్యా అవిఘ్నమనే ఆశీస్సుల నియ్యవయ్యా భక్తి శ్రద్ధలతో చేసిన పూజలు అందుకొని పర్యావరణాన్ని పరిరక్షించుకునే బుద్ధి నియ్యవయ్య.తల్లిదండ్రుల కంటే మించిన పుణ్యక్షేత్రాలు ఏమీ లేవు అని భావించి వారి చుట్టూ ప్రదక్షిణలు చేసి గణనాథుడవయినావు.కుంజరము వక్త్రము తెచ్చి పెట్టగ నీవు గజాననుడవయినావు.మట్టి గణపతిని పూజిద్దాం. పర్యావరణాన్ని పరిరక్షిద్దాం. ఆదిపూజ్యుడికి అభివందనంపార్వతీనందనుడికి ప్రియవందనం చేస్తూ.... మీకు మీ కుటుంబ సభ్యులకు వినాయక చవితి శుభాకాంక్షలు. ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ కవయిత్రి పత్తిపాటి మంజుల


## యువత మజ్జిగ లక్ష్మణ్ జెట్ట రవీందర్‌లను ఆదర్శంగా తీసుకోవాలి

**• శివాజీ యువజన మండలి ఆధ్వర్యంలో సన్మానం**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 23:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయులు మజ్జిగ లక్ష్మణ్ (ప్రభుత్వ పాలనా శాస్త్రం) జెట్ట రవీందర్ (ఫిజికల్ ఎడ్యుకేషన్)లు పిహెచ్డీ పట్టా పొందిన సందర్భంగా వారిరువురికి శివాజీ యువజన మండలి తరఫున సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా యువజన మండలి అధ్యక్షులు మాట్లాడుతూ యువత వీరిని ఆదర్శంగా తీసుకోవాలి అని కోరారు.ఈ కార్యక్రమంలో యువజన మండలి అధ్యక్షులు మజ్జిగ నరేశ్ ప్రధాన కార్యదర్శి తొండల అనిల్, యువజన మండలి సభ్యులు దిగోజు శ్రీను,సాధు కార్తీక్,కోరే మహేష్,పంజాల వివేకానంద , పంజాల రాజు, లోడి మహేష్, ఎండీ యూనుస్, లోడి ప్రదీప్,కోరే ప్రశాంత్,ప్రమోద్,లోకేష్, పాల్గొన్నారు.

## బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కాదూరి అచ్చయ్యని సన్మానించిన బిజెపి మండల నాయకులు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 23:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం శనివారం రోజున మండలానికి తొలిసారిగా విచ్చేసిన భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాదూరి అచ్చయ్యని సన్మానించిన బిజెపి మండల నాయకులు మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్, మండల ప్రధాన కార్యదర్శి ఆర్ మచ్చగిరి, బిజెపి నాయకులు బొట్టు అబ్బయ్య, బొబ్బలి ఇంద్రారెడ్డి, బండారు సత్యనారాయణ, దయ్యాల కుమారస్వామి, మజ్జిగ నరేష్, లోడి వెంకటయ్య, మేడి సాగర్, లోడి బద్రి, పరకాల రాంబాబు, అంబటి రాజు, గడ్డం స్వామి, లోడి మహేష్, కె నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీలో బాలికలకు చట్టాలపై స్పెషల్ ఆఫీసర్ దుర్గా సమక్షంలో అవగాహన సదస్సు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 23:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం లోతుకుంట గ్రామంలో గల కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం నందు స్పెషల్ ఆఫీసర్(ఎస్వో) దుర్గా సమక్షంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ యాదాద్రి భువనగిరి జిల్లా అదేశాలనుసారం మండల న్యాయ సేవా అధికార సంస్థ రామన్నపేట అధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్, సీనియర్ సివిల్ కోర్టు జడ్జి జి.సబిత హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జడ్జి మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని, సమాజం, చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, అనుకున్న లక్ష్యానికి చేరువైన అనంతరమే సొంత నిర్ణయాలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైన వెంటనే లీగల్ సర్వీసెస్ అథారిటీ టీమ్ దృష్టికి తీసుకురావాలని, ఎవరు అధైర్య పడవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్యానల్ అడ్వకేట్ దంతూరి సత్తయ్య, స్పెషల్ ఆఫీసర్ దుర్గా, అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ జాఫర్ అలీ, లీగల్ సెల్ సభ్యులు బత్తులగణేష్, కానుగంటి శ్రీశైలం, అధ్యాపక బృందం, కోర్టు సిబ్బంది, పోలీసు సిబ్బంది, పాల్గొన్నారు.

# చలో ఇంద్రపార్క్ ఆగస్టు 25న ఆర్ కృష్ణయ్య చేపడుతున్న సత్యాగ్రహ దీక్షను విజయవంతం చేయాలి

**బీసీలకు 42 శాతం రిజర్వేషన్లతో స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలి లేకుంటే యుద్ధమే**

**బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్ యాదవ్**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 23:** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మున్సిపాలిటీలో శనివారం రోజు బీసీలకు స్థానిక సంస్థల్లో 42% రిజర్వేషన్లు కల్పించాలని ఆగస్టు 25న ఇందిరాపార్కు వద్ద బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ ఎంపీ ఆర్ కృష్ణయ్య చేపడుతున్న సత్యాగ్రహ దీక్షను విజయవంతం చేయాలని భువనగిరిలో విద్యార్థులతో కలిసి కరపత్రం ఆవిష్కరించారు. బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్ యాదవ్, సామాజికవేత్త బట్టు రామచంద్రయ్య, జిల్లా ఉద్యోగుల సంఘం గౌరవ అధ్యక్షులు సింగనబోయిన మల్లేశం పాల్గొన్నారు.వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి బీసీ డిక్లరేషన్లో ఇచ్చినవన్నీ అమలు చేయాలి. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లతో ఎన్నికలకు పోవాలి. లేకపోతే యుద్ధమే. బీసీలు అంటే కేవలం ఓట్లు వేసే యంత్రాలుగానే భావిస్తున్నారా?ఎమ్మెల్యేలు మీరే ఎంపీలు మీరే ముఖ్యమంత్రి మీరే బీసీలు సర్పంచులు అయితే కూడా ఓర్వలేరా? ఇదేనా మీ ప్రజాపాలన. బీసీలు రాజకీయంగా 14% దాటలేదు ఉద్యోగ పరంగా 12% దాటలేదు 60 శాతం ఉన్న బీసీలకు 79 సంవత్సరాలుగా అన్యాయమే జరుగుతుంది. బిల్లుల అమలు విషయమై ప్రజా పోరాటంతో పాటు న్యాయపోరాటం కూడా చేయాల్సి ఉంది. రాష్ట్ర అసెంబ్లీ ఆమోదించిన రెండు బీసీ బిల్లులు గవర్నర్ వద్ద పెండింగులో వున్నాయి. మూడు నెలలు గడిచిపోయింది. ఆ బిల్లులను వారు తిరస్కరించడం గాని ఆమోదించడం గాని చేయలేదు. గతంలో ఇదే మాదిరి తమిళనాడు ప్రభుత్వం బిల్లులను గవర్నర్ కు పంపినప్పుడు గవర్నర్ సుదీర్ఘకాలం పాటు పెండింగ్ లో పెట్టడం జరిగింది. ఈ విషయంలో తమిళనాడు ప్రభుత్వం సుప్రీంకోర్టుకు పోవడం జరిగింది. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం బిల్లు అంగీకరించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించాలని ఈనెల 25వ తేదీన బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు రాజ్యసభ ఎంపీ ఆర్ కృష్ణయ్య చేపట్టే సత్యాగ్రహ దీక్షను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సామాజికవేత్త బట్టు రామచంద్రయ్య,జిల్లా ఉద్యోగుల సంఘం గౌరవ అధ్యక్షులు సింగనబోయిన మల్లేశం, శ్రీరామ్, వైష్ణవి, భాస్కర్, శిరీష, ఉమా, మహాలక్ష్మి, రమణ, రమాదేవి, ఉషశ్రీ, తదితరులు పాల్గొన్నారు.

## సురవరం సుధాకర్ రెడ్డికి నివాళు లర్పించిన సిపిఐ నాయకులు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 23:** సిపిఐ సీనియర్ నాయకులు జాతీయ మాజీ కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి చికిత్స పొందుతూ శుక్రవారం మరణించారు. శనివారం సిపిఐ ఆత్మకూరు(ఎం)మండల పార్టీ ఆధ్వర్యంలో చౌరస్తా వద్ద సుధాకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పల ముత్యాలు మాట్లాడుతూ సుధాకర్ రెడ్డి మరణం వామపక్ష పోరాటాలకు తీరని లోటు అని అన్నారు.ఆయన ఏ ఐ ఎస్ ఎఫ్, విద్యార్థి సంఘానికి జాతీయ కార్యదర్శిగా ఉన్నారని అదేవిధంగా ఏ ఐ వై ఎఫ్ కు జాతీయ అధ్యక్షుడిగా పని చేసారని గుర్తుచేశారు. సిపిఐ పార్టీకి జాతీయ కార్యదర్శిగా 2 పర్యాయాలు సేవాలందించారని గుర్తు చేసుకున్నారు. అదేవిధంగా ఉమ్మడి నల్గొండ జిల్లాకు ఎంపీగా ఎన్నో సేవలందించారని, ఆయన మరణించడం కమ్యూనిస్టు పార్టీకి తీరని లోటుగా భావిస్తూ, తన జీవితం మొత్తం కార్మిక కర్షక వర్గ పోరాటాలకే అంకితం చేసారని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి మారుపాక వెంకటేశ్ , సహాయ కార్యదర్శులు బత్తిని నరేష్, మహ్మద్ నయీమ్, సీపీఐ ఆత్మకూరు(ఎం)పట్టణ కార్యదర్శి మజ్జిగ నరసయ్య, మండల నాయకులు యాస బుచ్చిరెడ్డి, జక్క దయాకర్ రెడ్డి, జెల్ది రాములు,గుర్రం రాజమణి , గాజుల సిద్ధులు,సుల్తాన్ పురుషోత్తం, కసరబోయిన సత్తయ్య , కల్వల నర్సయ్య , మారుపాక స్వామి , అంబోజు రాములు, పంజాల వెంకటేష్, తాళ్ళపల్లి జగన్నాథం, పంజాల ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని బిజెపి బైక్ ర్యాలీ ఎంఆర్వో ఆఫీసు ముందు ధర్నా వినతి





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 23:** యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండల కేంద్రంలో శనివారం రోజు భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి రాజాపేట మండలంలో ఉన్న అన్ని గొలుసు కట్టు చెరువులకు నీళ్లు అందించాలి మరియు రాజాపేట మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ డిగ్రీ కళాశాలలను ఏర్పాటు చేయాలి, రాజపేట ప్రభుత్వ ఆసుపత్రిలో అంబులెన్స్ ఏర్పాటు చేసి గైనకాలజిస్ట్ ని నియమించి 24 గంటల వైద్య సౌకర్యం కల్పించాలని, మదర్ డైరీలో పెండింగ్లో ఉన్న పాడి రైతుల పాల బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ రాజాపేట మండల కేంద్రంలో బైక్ ర్యాలీ కార్యక్రమం నిర్వహించి ఎమ్మార్వో ఆఫీస్ ముందు నిరసనను తెలియజేసి స్థానిక ఎమ్మార్వోకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షులు మేకల రమేష్, సీనియర్ నాయకులు కానుగంటి శ్రీనివాస్ రెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు దాచేపల్లి రాజు, మండల ప్రధాన కార్యదర్శి మెండు భగవాన్ రెడ్డి, ఎర్రగోకుల వినోద్, దాచేపల్లి శ్రీనివాస్, బూరుగు శేఖర్ రెడ్డి, గుజ్జ రామచంద్రం, సాధబోయిన శంకర్, చాపురం శ్రీశైలం, మార్క శివ,బర్మ శ్రీశైలం, బిమనపల్లి రమేష్, కటికం నగేష్ , బూరెల శ్రీనివాస్, బొంగొని నర్సింలు, సంగం వేణు, విజయ్ కుమార్, ఉప్పరి మల్లేశం, పారుపల్లి సంజీవరెడ్డి, కాకల్ల నవీన్, గణేష్ నాయక్, రమేష్ నాయక్, కాకల్ల బీరప్ప, బూరుగు వెంకట్, పిట్టల పోచయ్య పోచంగల్ల బాబు, డొంకెన సంపత్, మెండు మాణిక్ రెడ్డి,చెప్పాలా శ్రీశైలం, బొల్ల మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

# గొట్టిపర్తి భాస్కర్‌కు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జాతీయ అవార్డు

- విద్యారంగానికి వన్నె తెచ్చిన ఎస్.వి.ఎన్
- భాస్కర్ కృషికి డా. రాధాకృష్ణన్ అవార్డు వరించడం పట్ల సర్వత్రా హర్షం




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 23:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్టలోని ఎస్.వి.ఎన్ డిజిటల్ స్కూల్ వ్యవస్థాపక కరస్పాండెంట్ గొట్టిపర్తి భాస్కర్ విద్యారంగంలో చేసిన అపారమైన కృషికి గుర్తింపుగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జాతీయ అవార్డు లభించింది. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన ఈ ప్రతిష్టాత్మక పురస్కారాన్ని అందుకున్నారు.ఎడ్యూటెక్, ట్రస్మా సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమం హైదరాబాద్ లోని జన్వాడ నియో కన్వెన్షన్ హాల్లో కన్నుల పండుగగా నిర్వహించారు.ఇది కేవలం ఒక వ్యక్తికి దక్కిన గౌరవం మాత్రమే కాదు, ఆయన గత 31 సంవత్సరాలుగా గ్రామీణ విద్యార్థుల భవిష్యత్తు కోసం నిర్మించిన ఒక విద్యా దేవాలయానికి లభించిన సత్కారం. పేద విద్యార్థుల కోసం ఒక కల.గొట్టిపర్తి భాస్కర్ 31 సంవత్సరాల క్రితం ఈ స్కూల్‌ను ప్రారంభించినప్పుడు ఆయనకు ఒకే ఒక్క లక్ష్యం ఉంది. గ్రామీణ ప్రాంతాల్లోని పేద విద్యార్థులకు కూడా నాణ్యమైన విద్యను అందించాలి. అనేక ఆర్థిక సవాళ్లను ఎదుర్కొని, ఆయన ఆ కలను నిజం చేశారు. నేడు, ఎస్.వి.ఎన్ డిజిటల్ స్కూల్ కేవలం ఒక విద్యా సంస్థగా కాకుండా, వేలాది మంది విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపుతున్న ఆశాదీపంగా నిలిచింది.విజయాలకు చిరునామా ఎస్.వి.ఎన్ విద్యార్థులు.గొట్టిపర్తి భాస్కర్ మార్గదర్శనంలో ఈ స్కూల్‌లో విద్యనభ్యసించిన ఎంతోమంది విద్యార్థులు ఈరోజు దేశంలోని వివిధ రంగాలలో అత్యున్నత స్థానాలను అధిరోహించారు. వారిలో డాక్టర్లు, ఇంజనీర్లు, మరియు పలు ప్రభుత్వ విభాగాల్లో తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తున్న ఉద్యోగులు ఉన్నారు. ముఖ్యంగా, ఒక సివిల్ సర్వెంట్ ఉన్నత స్థాయిలో పనిచేస్తున్నారు. ఇది స్కూల్ అందించిన నాణ్యమైన విద్యకు, మరియు విద్యార్థుల అంకితభావానికి నిదర్శనం. ఇటీవల ప్రకటించిన విద్యుత్ శాఖ ఉద్యోగాల ఫలితాల్లో ఎస్.వి.ఎన్ స్కూల్ నుంచి ఏకంగా ఐదుగురు విద్యార్థులు ఉద్యోగాలు సాధించి, స్కూల్‌కు గొప్ప కీర్తిని తీసుకొచ్చారు. ఈ అసాధారణ విజయం స్కూల్ విద్యా ప్రమాణాలను, మరియు విద్యార్థుల నిబద్ధతను చాటిచెబుతోంది.అవార్డు నా బాధ్యతను పెంచింది.ఈ అవార్డును అందుకున్న సందర్భంగా గొట్టిపర్తి భాస్కర్ మాట్లాడుతూ "ఈ పురస్కారం నా బాధ్యతను మరింత పెంచింది. నా విద్యార్థులు, ఉపాధ్యాయులు, మరియు నా కుటుంబం సహకారం లేకపోతే ఈ విజయం సాధ్యమయ్యేది కాదు" అని తెలిపారు. ఆయన కృషి, నిస్వార్థ సేవ, మరియు విద్యార్థులపై చూపించిన ప్రేమకు ఇది ఒక అద్భుతమైన గుర్తింపు. ఎస్.వి.ఎన్ డిజిటల్ స్కూల్ ఒక విద్యా సంస్థగా మాత్రమే కాకుండా, భవిష్యత్ తరాలకు స్ఫూర్తినిచ్చే ఒక విజయగాథగా నిలిచింది. భాస్కర్ కృషిని విద్యార్థులు, ఉపాధ్యాయులు, మరియు స్థానికులు ఎంతగానో అభినందిస్తున్నారు.

# మోటాకొండూర్‌లో సురవరం సంతాప సభ



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, ఆగస్టు 23:** భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి నల్లగొండ జిల్లా పార్లమెంట్ మాజీ ఎంపీ రెండు పర్యాయాలు అత్యధిక మెజార్టీతో గెలుపొందిన నాయకుడు సురవరం సుధాకర్ రెడ్డి శుక్రవారం రాత్రి అనారోగ్యంతో మరణించడం జరిగింది. వీరి సంతాప సభ యాదాద్రి భువనగిరి జిల్లా మోటాకొండూరు మండల కేంద్రంలో శనివారం రోజు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి యాదాద్రి భువనగిరి జిల్లా సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ, సీనియర్ నాయకులు రేగు సిద్ధయ్య, సిపిఐ పార్టీ మండల కార్యదర్శి గాదగాని మాణిక్యం, మండల సహాయ కార్యదర్శులు ఆలేటి బాలరాజు, ముసుకు పెంటా రెడ్డి, మండల కార్యవర్గ కౌన్సిల్ సభ్యులు బోళ్ల శ్రీను, పల్లె వెంకన్న, పశువుల నరసింహ, బీరకాయల మలేష్, మంచాల రాధమ్మ, బుడిగ సుదర్శన్, వెంకన్న, ఏ ఐ వై ఎఫ్ మండల అధ్యక్షులు కార్యదర్శులు బొలగని అశోక్, బీరకాయల మధు, గొట్టిపాముల సునీల్, బోగారం పాండు, మచ్చ సూర్యనారాయణ, పల్లె శ్రీను, పాల్గొన్నారు.

# డిస్టిక్ లెవెల్ అథ్లెటిక్ ఛాంపియన్షిప్‌లో ప్రతిభ కనబరిచిన టీజీఆర్ ఎస్‌జెసి

- నెక్కొండ టీజీఆర్ఎస్‌జెసి ప్రిన్సిపల్ జి, శ్రీదేవి




**తొలి అక్షరం/నెక్కొండ ఆగస్టు 23:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని టి ఎస్ ఆర్ ఎస్ జె సి నెక్కొండ నుండి వరంగల్ లోని జే ఎన్ ఎస్ గ్రౌండ్ లో వరంగల్ డిస్టిక్ లెవెల్ అథ్లెటిక్ ఛాంపియన్షిప్ లో పాల్గొన్న విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరచడం జరిగింది. అథ్లెటిక్స్ లో భాగంగా గోల్డ్,సిల్వర్, బ్రౌన్ మెడల్స్ ని సాధించారు. వరంగల్ లో జరిగిన అథ్లెటిక్ ఛాంపియన్షిప్ లో భాగంగా అండర్ 14 లో,జాను శ్రీ, అండర్ 18 లో డి,దివ్య లు పాల్గొన్నారు. డి, దివ్య జావలిన్ త్రూలో గోల్డ్ మెడల్, షార్ట్పుట్లో సిల్వర్ మెడల ను సాధించింది. జాను శ్రీ లాంగ్ జంప్ 600 మీటర్లు మరియు 600 మీటర్ల రన్నింగ్ లో ట్రై అథ్లెటిక్ లో డిస్ట్రిక్ట్ మూడో బహుమతిని లో భాగంగా బ్రౌన్జ్ మెడల్ సాధించింది. ఉత్తమ ప్రతిభ కనబరిచిన డి, దివ్య జానుశ్రీల ని పాఠశాల కళాశాల ప్రిన్సిపల్ శ్రీమతి జి శ్రీదేవి ఈ విజయానికి కారణమైన పీఈటి కమల కుమారి పాఠశాల మరియు కళాశాల ఉపాధ్యాయులు రాజేశ్వర్ సార్, అశోక్ సర్ ఫిజిక్స్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయుల ను అభినందించారు.

# స్థానిక జడ్పీ పాఠశాలలో మండల స్థాయి కృత్యమేళా కార్యక్రమం

- మండల విద్యాశాఖ అధికారి రత్న మాల





**తొలి అక్షరం/నెక్కొండ ఆగస్టు 23:** వరంగల్ జిల్లా నెక్కొండ లో మండల స్థాయి కృత్యమేల కార్యక్రమము స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాల నెక్కొండ యందు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమమును మండల విద్యాధికారి రత్నమాల ప్రారంభించి మాట్లాడుతూ, తరగతి గదిలో విద్యార్థులకు కృత్యాలను తయారు చేసి విద్య బోధన చేయడం వల్ల విద్యార్థులకు సులభంగా పాఠ్యాంశాలు అర్థమవుతాయని, అదేవిధంగా కృత్యాలను ఆకర్షణీయంగా తయారు చేసి పిల్లలకు బోధించినట్లయితే ఎక్కువ రోజులు వారు పాఠ్యాంశాలను గుర్తించుకునే అవకాశం ఉంటుందని, తెలియజేశారు.అదేవిధంగా ఉపాధ్యాయులందరూ ఆ దిశగా కృత్యాల తయారీలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై చక్కగా పాఠ్యాంశాలకు అనుగుణంగా కృత్యాలను తయారుచేసి పిల్లలకు బోధించిన అనంతరం వాటిని తరగతి గదులలో భద్రపరచుకున్నట్లయితే, ప్రతి సంవత్సరము విద్యార్థులకు సులభంగా బోధించడానికి అవకాశం ఉంటుందని, ఉపాధ్యాయులకు సూచించారు. చక్కని భోధన ఉపకరణాలు అదేవిధంగా మంచి ఆకర్షణీయమైన కృత్యాలను తయారుచేసిన ఉపాధ్యాయులను ఎంఈఓ అభినందించారు. అనంతరం కృత్యమేళాలో భాగస్వాములైన ఉపాధ్యాయులు వారి పాఠశాలల నుండి తయారుచేసిన కృత్యాలు ప్రదర్శించబడినవి అందులో భాగంగా తెలుగు విభాగంలో ప్రథమ స్థానం, యుపిఎస్ అమీన్ పేట , ద్వితీయ స్థానం యు పీఎస్ రెడ్లవాడ,తృతీయ స్థానం పిఎస్ పెద్ద కొర్పుల్ , మరియు ఇంగ్లీష్ విభాగంలో ప్రథమ స్థానం పీఎస్ నెక్కొండ ద్వితీయ స్థానం యుపిఎస్ సాయిరెడ్డిపల్లి గణితం విభాగంలో ప్రథమ స్థానం పిఎస్ వెంకటాపురం ద్వితీయ స్థానం,పిఎస్ నాగారం తృతీయ స్థానం, పీఎస్ రెడ్ల వాడ అదేవిధంగా ఈవీఎస్ విభాగంలో ప్రథమ స్థానం పిఎస్ పెద్ద కొర్పోలు ద్వితీయ స్థానంలో యుపిఎస్ సాయిరెడ్డిపల్లి పాఠశాలలు ఎంపిక కావడం జరిగినది, మండల స్థాయిలో ఎంపికైన పాఠశాలలు తదుపరి జిల్లా స్థాయిలో జరిగే కృత్యమేళాకు పాల్గొని ఇంకా మెరుగైన ఫలితాలు సాధించి,నెక్కొండ మండలమును ప్రథమ స్థానంలో నిలుపాలని ఎంఈఓ కోరారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ చంద్రుగొండ అలంకానిపేట, కాంప్లెక్స్ పాఠశాలల హెడ్మాస్టర్లు రంగారావు, రవికుమార్ మీర్ ఇక్బాల్ ఖాన్, జడ్జిలుగా రమేష్,ఐలయ్య, వీరన్న, మమత అదేవిధంగా వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు సిఆర్పిలు సుమలత, లావణ్య, దేవేందర్ శ్రీనివాస్,మరియు ఎంఐఎస్ కోఆర్డినేటర్ కార్తీక్ పాల్గొన్నారు.

# స్వయం ఉపాధి కల్పనపై దివ్యాంగులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించిన డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్

- దివ్యాంగులకు స్వయం ఉపాధి కల్పన కొరకు మంజూరైన యూనిట్ గ్రాంట్ పత్రాలను అందజేసిన ఎంపీడీవో



**తొలి అక్షరం/మిర్యాలగూడ,ఆగస్టు 23:** మిర్యాలగూడ మండల సమైక్య కార్యాలయంలో మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన దివ్యాంగులకు స్వయం ఉపాధి కల్పన పై అవగాహన సదస్సు, శిక్షణ కార్యక్రమం డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీడీవో శేషగిరి శర్మ హాజరై దివ్యంగ అభ్యర్థులకు బెన్ఫిషరీ గ్రాంట్ పత్రాలను అందించారు అనంతరం శిక్షణ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు స్వయం ఉపాధి కల్పన కోసం నిర్వహిస్తున్న ఈ శిక్షణ కార్యక్రమం దివ్యాంగుల జీవితాల్లో వెలుగులు నింపుతుందన్నారు అదేవిధంగా దివ్యాంగులు ఎవరిపై ఆధారపడకుండా స్వయంగా తమ వ్యాపారాన్ని తామే చేసుకునే విధంగా దోహదపడుతుందన్నారు రెడ్డిస్ ల్యాబ్ ఫౌండేషన్ వారు దివ్యాంగుల స్వయం ఉపాధి కల్పన కొరకు మండలాన్ని యూనిట్గా తీసుకొని వివిధ గ్రామాల నుండి అర్హులైన 16 మంది దివ్యాంగ అభ్యర్థులను ఎంపిక చేసి వారు వ్యాపారాలు చేసుకుంటూ అభివృద్ధి చెందడానికి ఒక్కొక్క అభ్యర్థికి 25వేల రూపాయల విలువచేసే కుట్టు మిషన్లు పిండి మిల్లులు మరికొన్ని యూనిట్లను డాక్టర్ రెడ్డి ఫౌండేషన్ వారు అందించడం చాలా అభినందించదగ్గ విషయం అన్నారు సమాజంలో అన్ని బాగుండి కూడా ఏమీ చేయకుండా ఇతరులపై ఆధారపడి బ్రతికేవారు ఉన్న ఈ రోజుల్లో దివ్యాంగులు తమ సొంత వ్యాపారంపై అభివృద్ధి చెందాలనే ఆలోచనతో డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ వారు నిర్వహిస్తున్న ఈ శిక్షణ కార్యక్రమానికి వచ్చిన దివ్యాంగ మిత్రులను అభినందిస్తున్నా మన్నారు అనంతరం శిక్షణ పూర్తి చేసుకున్న దివ్యాంగ అభ్యర్థులకు బెనిఫిషరీ యూనిట్ గ్రాండ్ పత్రాలను అందజేశారు ఈ కార్యక్రమంలో డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ డైరెక్టర్ పిఎన్ శ్రీనివాస్ దివ్యాంగులకు శిక్షణ తరగతులు నిర్వహించిన అనంతరం వ్యాపార అభివృద్ధికి కావలసిన మెలుకువల గురించి వివరించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శేషగిరి శర్మ డిపిఎం రామలింగయ్య సిడిపిఓ మమత ఏపిఎం దిలీప్ కుమార్ డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ డైరెక్టర్ పిఎన్ శ్రీనివాస్ టెరిటరీ హెడ్ సాయితేజ క్లస్టర్ కోఆర్డినేటర్స్ ఓం ప్రకాష్ మహేష్ మణికంఠ వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# కరాటే ఛాంపియన్‌కు నగదు బహుమతి

- అంతర్జాతీయ స్థాయి కరాటేలో గెలుపొందిన హరీష్
- ఇండియన్ హైట్స్ స్కూల్ యజమాన్యం నగదు బహుమతి అందచేత



**తొలి అక్షరం/షాద్ నగర్, ఆగస్టు 23:** రంగారెడ్డి జిల్లా షాద్నగర్ పట్టణంలో ఇండియన్ హైట్స్ స్కూల్ లో చదువుతున్న హరీష్ ఇటీవల జరిగిన అంతర్జాతీయ కరాటే పోటీల్లో బంగారు పతకం సాధించడం జరిగింది. హరీష్ పాల్గొన్న కుమితే మరియు కటాస్ విభాగంలో అత్యుత్తమ ప్రతిభను కనబరిచి రెండు విభాగాల్లో బంగారు పతకాలు సాధించడం జరిగింది. దీంతో ఇండియన్ హైట్స్ స్కూల్ యాజమాన్యం హరీష్ కి 5000 రూపాయలు నగదు బహుమతిని అందించడం జరిగింది. ఇండియన్ హైట్స్ స్కూల్ చైర్మన్ భువనేశ్వర్ మరియు దాక్షాయిని చేతుల మీదుగా విద్యార్థికి నగదు బహుమతి అందించడం జరిగింది. విద్యార్థులు చదువుతోపాటు కరాటేలో కూడా రాణించాలని, కరాటే వల్ల శారీరకంగా మానసికంగా విద్యార్థు లు దృఢంగా తయారవు తారని అందువలన విద్యార్థులకు కరాటే లో శిక్షణ ఇప్పిస్తున్న ట్లు స్కూల్ చైర్మన్ భువనేశ్వర్ అన్నారు. ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్ సాయినాథ యాదవ్, ఉత్తేజ్, విద్యార్థి యొక్క తల్లిదండ్రులు , ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# రక్త దానం కంటే గొప్ప దానం మరొకటి లేదు

**ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి**

**బ్రహ్మకుమారిస్ సమాజ సేవ విభాగం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం**

**హాజరైన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ లు బీఆర్ఎస్ నాయకులు**





**తొలి అక్షరం/షాద్ నగర్, ఆగస్టు 23:** రక్తం అనేది మనిషి ప్రాణాలకు ప్రాణాధారమని కేవలం ఒక మనిషి నుండి మరొకరికి మాత్రమే అందే వరమని, రక్త దానం కంటే గొప్ప దానం మరొకటి లేదన్నారు ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి. షాద్ నగర్ పట్టణంలోని విజయనగర్ కాలనీలో విశ్వ బంధుత్వ దినోత్సవ సందర్భంగా బ్రహ్మకుమారిస్ సమాజ సేవ విభాగం ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాని ఏర్పాటు చేశారు. ఈ రక్తదాన శిబిరానికి హాజరైన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ రక్తదానం చేసి సమాజానికి సేవ చేసే ఆలోచన చేసిన బ్రహ్మకుమారిస్ సమాజ సేవ విభాగా యాజమాన్యం శోభ బెహన్ జి , లక్ష్మీ బెహన్ జి లకు మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేశారు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి. గ్రంధాలయ చైర్మన్ మదన్ మోహన్ రెడ్డి, బెజిగం రమేష్, మాజీ కౌన్సిలర్ నంద కిషోర్, రెటికల్ నందీశ్వర్, మాజీ సర్పంచ్ యారం శేఖర్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు రఘుపతి రెడ్డి, నరసింహ రెడ్డి, శ్రీకాంత్ గౌడ్, మాచర్ల మురళి, మంచిరేవుల అశోక్, రమేష్ అగర్వాల్, మాచన్న చంద్రుడు, రామచందర్, చారి, శ్రీపాల్ రెడ్డి, నడికుడ సంతోష్ యాదవ్, కమ్మదానం సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# శాంతి నిలయంను ఆకస్మికంగా సందర్శించిన సీనియర్ సివిల్ కోర్టు జడ్జి జి.సబిత

**తొలి అక్షరం/వలిగొండ ఆగస్టు 23:** మండల కేంద్రంలో గల శాంతి నిలయం హర్ఫానైజ్ హోమ్ ను శనివారం నాడు మండల న్యాయ సేవా అధికార సంస్థ చైర్మన్, సీనియర్ సివిల్ కోర్టు జడ్జి జి.సబిత ఆకస్మికంగా సందర్శించారు. అక్కడ విద్యార్థుల ఎంపిక విధానం, వారికి కల్పిస్తున్న వసతులు, సౌకర్యాలు, మౌలిక సదుపాయాల పరిశీలించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వారికి మధ్యాహ్న భోజన సదుపాయం ను వంటలను పరిశీలించారు. అనంతరం నిర్వాహకులతో మాట్లాడి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్యానల్ అడ్వకేట్ దంతూరి సత్తయ్య, అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ జాఫర్ అలీ, లీగల్ సెల్ సభ్యులు బత్తుల గణేష్, కానుగంటి శ్రీశైలం,హోమ్‌సిబ్బంది, కోర్టు సిబ్బంది, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## క్రికెట్ క్రీడతో మానసిక ఆరోగ్యం, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయి

**బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్**

**గంట్లవెళ్ళి గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవం**





**తొలి అక్షరం/ఫరూఖ్ నగర్, ఆగస్టు 23:** క్రికెట్ క్రీడతో మానసిక ఆరోగ్యం, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వై. రవీందర్ యాదవ్ అన్నారు. శనివారం ఫరూఖ్ నగర్ మండలం గంట్లవెళ్ళి గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు ఆవ జగన్ ఏర్పాటుచేసిన క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. క్రీడల పోటీలలో విజయాలు, పరిచయాలు సహజమని, ఓటమిని అంగీకరించడం, విజయంతో క్రమశిక్షణను నేర్చుకోవడం వంటివి అలవర్చుకోవాలని సూచించారు. ముఖ్యంగా క్రికెట్ క్రీడతో క్రమశిక్షణ, ఓర్పు, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని, ఈ క్రీడను ఆడిన, తిలకించిన మానసిక ప్రశాంతత కలుగుతుందని అభిప్రాయపడ్డారు. గ్రామీణ ప్రాంత క్రీడాకారులు సైతం అన్ని క్రీడా అంశాలలో రాణించడం సంతోషకరమని, చదువుతోపాటు క్రీడల్లో రాణించి సమాజంలో ప్రత్యేక గుర్తింపును పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ సర్పంచులు భాస్కర్, రంగయ్య గౌడ్ నాయకులు వీరేశం గుప్తా, వెంకట్ రెడ్డి, బిశ్వ రామకృష్ణ, పల్లె శ్రీనివాస్ రెడ్డి, భాస్కర్, నగరం శ్రీనివాస్, నరసింహా, కిరణ్ కుమార్ గౌడ్, ఫారూఖ్, జాను నాయక్, ఆంజనేయులు, సిద్దు, కుమార్, అంబదాస్, రాఘవేందర్, శివ కుమార్ యాదవ్, భరత్, సదా యాదవ్, కావలి కృష్ణయ్య తదితరులు మరియు క్రీడాకారులు పాల్గొన్నారు.

## గర్భిణీ స్త్రీ హెచ్ఐవి సిపిలిస్ పరీక్షలు చేయించుకోవాలి






**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో ఆగస్టు 23:** ప్రతి గర్భిణీ స్త్రీ తన గర్భస్థ శిశువుకు హెచ్ఐవి మరియు సిఫిలిస్ సోకకుండా ఉండాలంటే గర్భము దాల్చగానే ఒకసారి, మరియు 7 నుంచి 8 నెలల గర్భ కాలములో మరొకసారి తప్పకుండా హెచ్ఐవి మరియు సిఫిలిస్ పరీక్షలు మీ దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చేయించుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ రవి రాథోడ్ అన్నారు.తెలంగాణ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సంయుక్తంగా ఆంగన్వాడీ టీచర్లకు స్థానిక లయన్స్ క్లబ్ భవనంలో నిర్వహించిన శిక్షణా కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ రవి రాథోడ్ విచ్చేసి మాట్లాడుతూ ఈ శిక్షణ యొక్క ప్రధాన ఉద్దేశ్యం గర్భిణీ స్త్రీలను ఆంగన్వాడీ కేంద్రాల వద్ద తప్పనిసరిగా నమోదు చేసి వారికి అవసరమైన పౌష్టికాహారాన్ని అందించడం,హెచ్ఐవి సోకిన తల్లి నుండి బిడ్డకు ప్రసవ సమయంలో గాని, పాలు పట్టే సమయంలో హెచ్.ఐ.వి రాకుండా నిరోధించుటకు గర్భిణీ గా వున్నప్పటి నుండి ఆంటీ రెట్రో వైరల్ మందులు వాడటం వలన పుట్ట బోయే బిడ్డకు హెచ్ఐవి రాకుండా కాపాడవచ్చని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటి వారిచే జారీచేయబడిన శుభవార్త కరపత్రం విడుదల చేశారు.ప్రోగ్రాం అధికారి లెప్రసి, ఎయిడ్స్ డాక్టర్ విజయ్ కుమార్ మాట్లాడుతూ ఆంగన్వాడీ టీచర్లు గ్రామస్థాయిలో అవగాహన కల్పించడంతో పాటు,గర్భిణీ స్త్రీలను సకాలంలో వైద్య పరీక్షలకు, అవసరమైన చికిత్సకు ప్రోత్సహించాల్సిన బాధ్యత తీసుకోవాలని అన్నారు. ఈ శిక్షణ ద్వారా ఆంగన్వాడీ టీచర్లు సమాజంలో అవగాహన పెంపొందించడంతో పాటు, రాబోయే తరాలను హెచ్ఐవీ రహితంగా తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషించగలరని తెలియజేశారు.ఈ శిక్షణ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ సారంగం, డాక్టర్ విజయ్ కుమార్, జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి ప్రసాద్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, ఎంపిహెచ్ఈ ఓ లోక్య, తెలంగాణ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ జ్యోతి, సిఎస్ఓ సారయ్య, ఎస్ఎస్కే మేనేజర్ రమేశ్, ఐసిటిసి కౌన్సిలర్ రమేశ్, అంగన్వాడీ సూపర్వైజర్స్, టీచర్సలు పాల్గొన్నారు.

# జూనియర్ కళాశాలను పట్టించుకునే నాథుడే లేడా..?

**● మానుకోట ప్రభుత్వ జూనియర్ కళాశాల సందర్శన వేం నరేందర్ రెడ్డి చొరవ తీసుకొని నూతన భవనం ఏర్పాటు చేయాలి: డిఎస్ఎఫ్ఐ జాతీయ అధ్యక్షుడు... డాక్టర్ వివేక్...**



**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో ఆగస్టు 23:** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలుర నూతన భవనం ఏర్పాటు చేయాలని డిఎస్ఎఫ్ఐ జాతీయ అధ్యక్షులు డాక్టర్ వివేక్ ప్రభుత్వన్ని కోరారు. కళాశాల ప్రాంతం సందర్శించారు.డిఎస్ఎఫ్ఐ జాతీయ అధ్యక్షులు వివేక్ మాట్లాడుతూ ఎంతోమందిని మేధావులుగా తీర్చి దిద్దిన మానుకోట ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనం శిథిలావస్థలో చేరుకుందని కళాశాలను పట్టించుకునే నాథుడే లేదని మండిపడ్డారు.పేరుకే ప్రజా ప్రభుత్వం తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం వల్ల విద్యా వ్యవస్థకు ఒరిగేది ఏమీ లేదని ఎద్దవా చేశారు.వానొస్తే వలవల గాలి వస్తే గలగల అన్నచదంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల పరిస్థితి ఉందని కనీసం విద్యార్థులకు కరెంటు లైట్ ఫ్యాన్ లేక అనేక అవస్థలు పడుతున్నారని ప్రభుత్వం పై మండిపడ్డారు.ఎక్కడ ముట్టుకున్న కళాశాల గోడలు కరెంట్ సప్లై అయి ఏర్త్ వస్తుంది అని,ఆ సమయంలో విద్యార్థులకు ఏదైనా జరిగితే బాధ్యులు ఎవరని ప్రశ్నిచ్చారు. ఆర్ఓ ప్లాంట్ ఉన్న కూడా అది పనిచేయక విద్యార్థులు తాగడానికి మంచినీటి సౌకర్యం లేక ఇంటి నుండే వాటర్ బాటిల్ తీసుకొస్తున్నారని విద్యార్థుల భవిష్యత్తు పట్టించుకోని ఈ ప్రభుత్వం పతనం అవ్వక తప్పదని వారు అన్నారు. వర్షం వస్తే సాలు క్లాస్ రూమ్ లు చెరువుల తలపించే విధంగా ఉన్నాయని మండిపడ్డారు. జిల్లా కేంద్రంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల పరిస్థితి ఇది అయితే మండలంలో ఉన్న జూనియర్ కళాశాల పరిస్థితి ఏ విధంగా ఉందో అని ఒక్కసారి ప్రజా ప్రతినిధులు ఆలోచించాలని ప్రభుత్వాన్ని వారు కోరారు.జిల్లా హెడ్ క్వార్టర్ లో ఉన్న కళాశాల భవనం చూస్తే బూత్ బంగ్లాను తలపించే విధంగా ఉందని. ప్రజా ప్రతినిధులు ఏమో ఏసీ ఉండే పెద్దపెద్ద బంగాల్లో ఉంటారు కానీ మా గిరిజన విద్యార్థులు పెచ్చులు ఊడిపోయే పాతబడ్డ బంగ్లాలో చదువుకోవాల్సిన దుస్థితి ఉందని తక్షణమే ప్రభుత్వ అధికారులు ఇప్పటికైనా నూతన భవనాన్ని కేటాయించాలని డిమాండ్ చేశారు లేనియెడల రాబోయే రోజుల్లో విద్యార్థులను ఏకం చేసి ఉద్యమాలు ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహబూబాబాద్ మండలం,గాంధీ పురం పాఠశాలలో సుమారు వంద మంది విద్యార్థులకు టై, బెల్ట్ డొనేట్ చేసారు. ఏ సమస్య ఉన్న దానిని పరిష్కారం కోసం మా విద్యార్థి సంఘం ముందు ఉంటది అని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు బుర్ర వీరభద్రం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెలోత్ సాయికుమార్, రాష్ట్ర కోశాధికారి గుగులోతు సూర్యప్రకాష్, కోర్ కమిటీ సభ్యులు శ్రీకాంత్,జవహర,ఎర్ర దిలీప్,దేవేందర్, శివ వర్మ, రమేష్,ఎర్ర నితీష్,తిరుపతి,లేవి జియాన్ చరణ్,మురళి, విష్ణు,సాయి, కిరణ్,పాల్గొన్నారు.

# అభివృద్ధి ప్రజల్లోకి తీసుకెళ్లాలనే ఈ యాత్ర

**● ప్రజా జనహిత పాదయాత్రలో భాగస్వాములు కావాలి ● ఈనెల 25,26వ తేదీల్లో వర్ధన్నపేట నియోజకవర్గంలో యాత్ర**

**● సమావేశంలో పాల్గొన్న మంత్రులు లక్ష్మణ్,సీతక్క ఎమ్మెల్యేలు నాయిని,కేఆర్ నాగరాజు, యశస్విని రెడ్డి**





**తొలి అక్షరం/హన్మకొండ ఆగస్టు 23:** ఆగస్టు 25,26 తేదీలలో టిపిసిసి అధ్యక్షులు శ్రీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్,రాష్ట్ర పార్టీ వ్యవహారాల ఇన్చార్జ్ శ్రీమతి మీనాక్షి నటరాజన్ చేపట్టిన జనహిత పాదయాత్ర వర్ధన్నపేట నియోజకవర్గంలో చేపట్టిన క్రమంలో ఈరోజు హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉమ్మడి జిల్లా ప్రజా ప్రతినిధుల పార్టీ ముఖ్య నాయకుల సమీక్ష సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న జిల్లా పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ,వికలాంగులు, సీనియర్ సిటిజెన్లు మరియు ట్రాన్స్ జెండర్ వ్యక్తుల సాధికారత మంత్రి శ్రీ అడ్లూరి లక్ష్మణ్, రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క పాల్గొన్నారు. సమావేశం అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ ఆలోచన మేరకు నిర్వహిస్తున్న ఈ పాదయాత్ర ద్వారా ప్రజల్లోకి ప్రజా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి ఫలాలను ప్రజలందరికీ వివరించే విధంగా ప్రణాళికలు రూపొందించామని అన్నారు. వర్ధన్నపేట శాసనసభ్యులు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నేతృత్వంలో పాదయాత్ర జరుగుతుందని మంత్రి అన్నారు. వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలో జన హిత పాదయాత్ర వివరాలు వెల్లడిస్తూ.. తేదీ 25/08/2025 రోజున సాయంత్రం 4 గంటలకు వర్ధన్నపేట మండలం ఇల్లంద మార్కెట్ నుండి వర్ధన్నపేట టౌన్ అంబేద్కర్ సెంటర్ వరకు జరుగుతుందని అలాగే తేదీ26/08/2025 రోజున ఉదయం 6:30 గంటలకు వర్ధన్నపేట టౌన్ ఫిరంగి గడ్డ ప్రభుత్వ పాఠశాలలో శ్రమదానం కార్యక్రమం జరుగుతుందని అన్నారు. ఉదయం 10 గంటలకు ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అయినవోలు శ్రీ మల్లికార్జున స్వామి వారిని దర్శించుకొని ఉదయం 11 గంటలకు వర్ధన్నపేట టౌన్ శివారులోని లక్ష్మీ గార్డెన్స్ నందు జిల్లా కార్యకర్తల సమావేశం ఉంటుందని తెలిపారు. ఆయా జిల్లాల అధ్యక్షులు వారి నేతృత్వంలో పాదయాత్రను విజయవంతం చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ,శాసనమండలి సభ్యులు బసవరాజు సారయ్య, లక్ష్మణ్ నాయక్,పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య, ఎమ్మెల్యేలు కేఆర్ నాగరాజ్, ఠాకూర్,యశస్విని రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షులు చిట్ల సత్యనారాయణ, నమిండ్ల శ్రీనివాస్,ధర్మారావు, పిసిసి ప్రధాన కార్యదర్శి పివి శ్రీనివాస్, బుద్ధ ప్రభాకర్ రెడ్డి, దుద్దిల్ల శ్రీనుబాబు,పిసిసి సభ్యులు బత్తిని శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఐత ప్రకాష్, పైడాకుల అశోక్, మేయర్ గుండు సుధారాణి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీస్ ఖాన్, ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల మేధస్సును వెలికితీయడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలి

**ప్రభుత్వం ప్రవేశ పెట్టిన డైట్ మెనూను పక్కాగా అమలు చేయాలి**

**ప్రభుత్వ వసతి గృహాలలో ఆకస్మిక తనిఖీ నిర్వహించిన, జిల్లా కలెక్టర్**





**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో ఆగస్టు 23:** కలెక్టర్ శనివారం పట్టణంలోని సాంఘిక సంక్షేమ శాఖ ఫార్మసీ కాలేజ్ అనంతరం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మహబూబాబాద్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, కేసముద్రం మండల కేంద్రంలోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ గిరిజన బాలికల జూనియర్ కాలేజ్, జిల్లా పరిషత్ హై స్కూల్ కల్వలను అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సందర్శించారు,ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థినీ,విద్యార్థుల మేధస్సును వెలికితీయడానికి నూతన టెక్నాలజీ ఉపయోగించి, సబ్జెక్టుల వారీగా విద్యా బోధనలు అందించుటకు ఉపాధ్యాయులు అంకిత భావంతో పనిచేయాలని, ప్రభుత్వం ప్రవేశపెట్టిన డైట్ మెనూ ప్రకారం రుచికరమైన నాణ్యమైన ఆహారాన్ని అందించాలన్నారు,జిల్లా కలెక్టర్,సమాజంలో అత్యంత గౌరవప్రదమైన వృత్తి, ఉపాధ్యాయ వృత్తి అని, ప్రతి ఒక్కరు విద్యాసంస్థల నుండి భావి భారత పౌరులుగా బయటకి వస్తారని,అందులో కీలకపాత్ర ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు ఉంటుందని అన్నారు,ప్రభుత్వం కల్పించిన డైట్ మెనూ ద్వారా అన్ని ప్రభుత్వ వసతి గృహాలు, విద్యాసంస్థలలో పిల్లలకు రుచికరమైన ఆహారం అందుతుందని, తద్వారా పిల్లలు ఆరోగ్యంగా ఉండి చదువులపై దృష్టి పెట్టడం జరుగుతుందని మంచి ఉద్దేశంతో ఈ పథకం అమలు చేయడం జరుగుతుందన్నారు, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, డిజిటల్ తరగతులను ప్రభుత్వం కల్పించినందున ఉపాధ్యాయులు ఈ సాధనాల ద్వారా పిల్లల మేధస్సును వెలికి తీసి వారిని ప్రతి సబ్జెక్టు వారీగా సామర్థ్యాలను గుర్తించాలన్నారు,మధ్యాహ్న భోజనం సిద్ధం చేసే సిబ్బంది తగిన జాగ్రత్తలు వహిస్తూ ఉండాలని, విద్యా సంస్థలోని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు, పిల్లలకు షెడ్యూలు ప్రకారం వైద్య పరీక్షలు నిర్వహించాలని, మానసిక వైద్య నిపుణుల చేత కౌన్సెలింగ్ నిర్వహించాలన్నారు, ఈ సందర్భంగా వారు డైనింగ్ హాల్, కిచెన్ షెడ్,మరుగుదొడ్లు, తరగతి గదులు, స్టోర్ రూమ్ తదితర ప్రదేశాల పరిసరాలను పరిశీలించారు,విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను స్వయంగా వారిని అడిగి తెలుసుకున్నారు,మండలాల ప్రత్యేక అధికారులు ప్రస్తుతం జరుగుతున్న యూరియా పంపిణీ కార్యక్రమం తో పాటు అన్ని వసతి గృహాలను సందర్శించాలని సూచించారు,ఈ పర్యటనలో కలెక్టర్, అదనపు కలెక్టర్ వెంట సంబంధిత సిబ్బంది ఉపాధ్యాయులు ఉన్నారు.

## ఎక్కడా కరెంట్ కష్టాలు ఉండొద్దు ..!

**కొందుర్గులో కరెంట్ సామాగ్రి గోడౌన్ పరిశీలన**

**నూతన ట్రాన్స్ ఫారంను ప్రారంభించిన ఎమ్మెల్యే**



**తొలి అక్షరం/కొందుర్గు, ఆగస్టు 23:** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గ వ్యాప్తంగా కరెంటు సమస్యలు కష్టాలు ఉండకూడదని దీనికి సంబంధించిన పూర్తి సామాగ్రి అందుబాటులో ఉండాలని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. శనివారం నియోజకవర్గంలోని కొందుర్గు మండల కేంద్రంలో నూతన ట్రాన్స్ఫార్మర్ ను మండల పార్టీ అధ్యక్షులు కృష్ణారెడ్డి, విద్యుత్ శాఖ డిఈ శ్యాంసుందర్ రెడ్డి, ఎడి సత్యనారాయణ, ఏఈ రవికుమార్, విద్యుత్ కాంట్రాక్టర్ సంగేమ్ మధుసూదన్ రెడ్డిలతో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని విద్యుత్ గోడౌన్ ను పరిశీలించారు. ప్రజలకు అవసరమైన సామాగ్రితో పాటు రైతులకు అవసరమయ్యే ట్రాన్స్ఫార్మర్లు ఇతర వనరులు అందుబాటులో పెద్ద ఎత్తున ఉన్నాయని దరఖాస్తులు వచ్చిన 15 రోజుల్లో సమస్య పరిష్కారం లభిస్తుందని ఎమ్మెల్యే శంకర్ స్పష్టం చేశారు. కరెంటు కష్టాలు ఎక్కడ తలెత్తకుండా విద్యుత్ సిబ్బంది నిరంతరం సమీక్షలు నిర్వహించుకుని పరిశీలన జరుపుకొని ముందుకు సాగాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఆర్థికంగా ప్రభుత్వానికి ఎంత ఖర్చు అయినా ఎలాంటి ఒడిదుడుకులు లేకుండా సామాగ్రి సమకూర్చే బాధ్యత తనదని శంకర్ సిబ్బందికి సూచించారు. ప్రజలకు నాణ్యమైన విద్యుత్తును అందజేయాలని ఎవరికీ ఏ అవసరం ఉన్న వెంటనే తీర్చే ప్రయత్నం చేయాలని ఎమ్మెల్యే శంకర్ సూచించారు. ఈ సందర్భంగా విద్యుత్ సిబ్బందిని, కాంట్రాక్టర్ మధుసూదన్ రెడ్డి తదితరులను ఎమ్మెల్యే అభినందించారు.

# వర్షానికి చెదిరిపోయిన రహదారి.. రాకపోకలకు అడ్డంకి

**- గుంతల మయంగా మారిన ... చేన్నారెడ్డి గూడ - చెగిరెడ్డి ఘనపూర్ రహదారి - తక్షణమే మరమ్మతులు చేపట్టాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్ డిమాండ్**



**తొలి అక్షరం/చౌదర్ గూడా, ఆగస్టు 23:** షాద్ నగర్ నియోజకవర్గం లోని చౌదర్ గూడా మండలం చేన్నారెడ్డి గూడ నుంచి చెగిరెడ్డి ఘనపూర్ వెళ్లే ప్రధాన రహదారి, మరొకచోట జాకారం నుంచి గుంజలపాడు రహదారి కూడా వర్ష ప్రభావానికి తీవ్రంగా దెబ్బతింది. గడిచిన పది రోజులుగా ఈ రహదారి గుండా రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. బస్సులు ఆగిపోవడంతో విద్యార్థులు, కార్మికులు, ఉద్యోగులు, రైతులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యపై విద్యార్థి సంఘాలు ఆందోళన వ్యక్తం చేశాయి. ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్ మాట్లాడుతూ... విద్యార్థులు పాఠశాలలు, కళాశాలలకు వెళ్లడంలో ఇబ్బందులు పడుతున్నారు. క్షేత్రస్థాయి అధికారుల ఆదేశాల మేరకు గుంతల కారణంగా బస్సులు నిలిపి వేయబడ్డాయని స్పష్టం చేస్తున్నారు . వెంటనే రోడ్డు మరమ్మత్తులు చేపట్టకపోతే మా ఉద్యమాన్ని విస్తృత పరుస్తామని హెచ్చరించారు. ఇక బస్ డ్రైవర్లు, కండక్టర్లు మాట్లాడుతూ... రోడ్డుపై తీవ్రస్థాయిలో గుంతలు ఏర్పడటంతో వాహనాలు నడపడం ప్రమాదకరంగా మారింది. అందుకే అధికారులు రాకపోకలు నిలిపివేయమని ఆదేశించారు. రోడ్డు సరిగా మరమ్మతులు చేస్తే మళ్లీ బస్సు సర్వీసులు ప్రారంభిస్తామని తెలిపారు. స్థానిక ప్రజలు మాట్లాడుతూ....ప్రతిరోజూ పల్లెలో నుంచి బయటకు వెళ్లడానికి రహదారి లేక మాకు పాదయాత్ర తప్పడం లేదు. అనారోగ్య సమస్యలు వచ్చినా, అత్యవసర సమయంలోనూ ఇక్కడి నుంచి బయటికెళ్లడం కష్టతరమైందని వాపోయారు. ఈ సమస్యపై స్థానిక నేతలు కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపిటిసి గొబ్రియ నాయక్, ఘనపూర్ గ్రామ మాజీ సర్పంచ్ సాయిలు బిఆర్ఎస్ పార్టీ చింతకుంట తండా అధ్యక్షులు మాన్యా నాయక్, చందు నాయక్, స్థానిక నాయకులు,కుమార్ నాయక్ శ్రీను ప్రవీణ్ శ్రీను స్పందిస్తూ... రోడ్డు పరిస్థితిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామని, త్వరలోనే మరమ్మత్తులు చేపట్టి రవాణా సౌకర్యాలు సజావుగా కొనసాగేలా కృషి చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. రోడ్డు మరమ్మత్తులు తక్షణమే చేయకపోతే ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్ విద్యార్థులతో గ్రామస్తులతో ఆందోళన వ్యక్తం చేస్తామని హెచ్చరించారు.

# బీసీల ఐక్యతే శక్తి... బీసీలకే రాజ్యాధికారం

**బీసీలు ఐక్యంగా నిలిస్తేనే రాజ్యాధికారం సాధ్యమవుతుంది**

**బీసీల రిజర్వేషన్ల కోసం ఆర్.కృష్ణయ్య దీక్ష...షాద్‌నగర్ బీసీ సేన మద్దతు**

**షాద్ నగర్ బీసీ సేన కార్యాలయంలో సమావేశం**

**సత్యాగ్రహ దీక్షకు పెద్ద ఎత్తున తరలి రావాలని జాతీయ అధ్యక్షుడు బర్క కృష్ణయ్య పిలుపు**





**తొలి అక్షరం/షాద్ నగర్, ఆగస్టు 23:** హైదరాబాద్‌లో ఈ నెల 25న బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య నిరాహార దీక్ష చేపట్టనున్నారు. ఈ దీక్షను విజయవంతం చేయాలనే సంకల్పంతో షాద్‌నగర్ బీసీ సేన కార్యాలయం చటాన్‌పల్లిలో జిల్లా అధ్యక్షుడు సదర్ శ్రీనివాస్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీసీ సేన జాతీయ అధ్యక్షుడు బర్క కృష్ణయ్య హాజరై, బీసీల ఐక్యతను మరింత బలపరచాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. ఆయన మాట్లాడుతూ...ఆర్.కృష్ణయ్య ఎన్నో దశాబ్దాలుగా బీసీల హక్కుల కోసం అలుపెరగని పోరాటం చేస్తున్నారు. ఆయన ఉద్యమాల ఫలితంగానే విద్యార్థులకు హాస్టల్ వసతులు వంటి అనేక ప్రయోజనాలు అందాయి. ఇప్పుడు మన అందరం ఆయనకు అండగా నిలిచి, రిజర్వేషన్ల సాధనకు పెద్ద ఎత్తున సత్యాగ్రహ దీక్షలో పాల్గొనాలి అని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సభలో పలువురు నేతలు మాట్లాడుతూ బీసీలు ఐక్యంగా నిలిస్తేనే రాజ్యాధికారం సాధ్యమవుతుందని, ప్రతి ఒక్కరు దీక్ష విజయవంతం చేయడంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సదర్ శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు మేకల వెంకటేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి జువ్వ సుధాకర్, నియోజవర్గ అధ్యక్షులు కత్తి చంద్రశేఖర అప్ప, నియోజకవర్గ యువజన అధ్యక్షులు పాలాది శ్రీనివాస్, నీయోజకవర్గ మహిళా అధ్యక్షురాలు బాస వరలక్ష్మి, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి భూషణ్ నరేష్, నియోజకవర్గ కోశాధికారి జమాల్పూర్ చందూలాల్, పట్టణ అధ్యక్షులు తంగేడి పల్లి శంకర్, పట్టణ మహిళా అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి గౌడ్, లీగల్ సెల్ ఇంచార్జి చీపిరి చంద్రశేఖర్, మరియు నియోజవర్గ మహిళా ప్రధాన కార్యదర్శి సౌజన్య, నియోజవర్గ ప్రచార కార్యదర్శి మమత, సహాయ కార్యదర్శి ఏలూరు వసంత, పట్టణ మహిళా ఉపాధ్యక్షురాలు బాలమణి, ఫరూక్నగర్ మండలం మహిళా అధ్యక్షురాలు జక్కుల జలజ, జిల్లేడు చౌదర్ గూడా మహిళ మండల అధ్యక్షురాలు ప్యాట జయ శ్రీకాంత్, కొందరు మహిళ మండల అధ్యక్షురాలు అనిత, నందిగామ మహిళా మండల అధ్యక్షురాలు జ్యోతి, పరిజ్ఞానం మండలం మహిళా ఉపాధ్యక్షురాలు స్రవంతి రాజ్, ఫరూక్నగర్ మండలం మహిళా కార్యదర్శి సునీత రాజ్, ఫరూక్నగర్ మండల అధ్యక్షులు షాబాద్ రవి, చౌదర్ గూడా మండల అధ్యక్షులు బోయ చెన్నయ్య, కొందుర్గ్ మండల అధ్యక్షులు రమేష్, నందిగామ మండల అధ్యక్షులు మహేందర్, మరియు లింగం, అమృతం దామోదర్,షాబాద్ శంకరయ్య, లావణ్య అశోక్, అంజయ్య, రమేష్ గౌడ్బ్, బోయ అశోక్, రవిశంకర్, శివకుమార్, శ్రీకాంత్, అలాగే అనేక మంది మండల అధ్యక్షులు, మహిళా నాయకులు, బీసీ సేన కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. సమావేశంలో "బీసీల ఐక్యతే శక్తి... బీసీలకే రాజ్యాధికారం" అన్న నినాదాలు మారుమ్రోగాయి..

# జాతరెళ్ళిపోదాం.. జాతర కానిద్దాం

**● శ్రీ పానకాల నరసింహ స్వామికి "శంకరుడి" పూజలు ● లక్ష్మి నరసింహ స్వామినీ దర్శించుకున్న ఎమ్మెల్యే శంకర్..**

**● దేవాలయంలో ప్రత్యేక పూజలు**

**● జాతరలో జిలేబి తినుబండారాల కొనుగోలు ● జానపదుల జీవన విధానానికి, ధార్మిక జీవనానికి అద్దం పట్టే జాతరలు**







**తొలి అక్షరం/కేశంపేట, ఆగస్టు 23:** జాతరలన్ని జానపదుల జీవన విధానానికి, విశ్వాసాలకు, ధార్మిక జీవనానికి అద్దం పడుతాయి. తెలంగాణలోని పల్లెపల్లెలో జాతరలు జరుగుతుంటాయ. వాటిలో కొన్ని మాత్రమే ప్రముఖంగా కనిపిస్తాయనీ షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజక వర్గంలోని కేశంపేట మండల%శీ% సంతాపూర్ అడవి ప్రాంతంలో ఉన్న శ్రీ పానకాల లక్ష్మీ నరసింహ స్వామి క్షేత్రంలో ఉత్సవాల సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజలను షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అభిమానులు కార్యకర్తలతో కలిసి నిర్వహించారు. కేశంపేట మాజీ జెడ్పిటిసి తంద్ర విశాల శ్రావణ్ రెడ్డి దంపతులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జగదీశ్వరప్ప, మండల పార్టీ అధ్యక్షులు గూడ వీరేశం, మాజీ అధ్యక్షుడు సురేష్ రెడ్డి, యువనేత పల్లె ఆనంద్, మాజీ సర్పంచ్ అంజయ్య తదితరులతో కలిసి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని జాతర సందర్భంగా దర్శించుకున్నారు. జాతర ప్రాముఖ్యతను తెలుసుకొని భక్తులతో మమేకమై వారితో కలియతిరిగారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు ఎమ్మెల్యే శంకర్ ను విద్యుత్ సౌకర్యం కల్పించాలని కోరారు. దీంతో ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ త్వరలోనే శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయ ప్రాంగణంలో విద్యుత్ కాంతులు వీరజిమ్మేలా చర్యలు తీసుకుంటానని తెలిపారు. భక్తులు ఎంతో శ్రద్ధతో ఈ అడవిలో పానకాల నరసింహ స్వామిని దర్శించుకుని ఎంతో పుణ్యాన్ని పొందుతున్నారని ఎమ్మెల్యే అన్నారు. అనంతరం శ్రీ పానకాల లక్ష్మీ నరసింహస్వామి ఉత్సవాలలో తిను బండారాల వ్యాపారుల వద్దకు వెళ్లి వ్యాపారం ఎలా సాగుతుందని అడిగి తెలుసుకున్నారు. జాతర అంటే జిలేబిలు ఇతర తినుబండారాలు ఎంతో ప్రత్యేకతగా అనిపిస్తాయని ఎమ్మెల్యే వారితో చర్చించారు. ఎమ్మెల్యే శంకర్ తన సొంత డబ్బులతో జిలేబి తదితర తిరుబండలను కొని కార్యకర్తలకు భక్తులకు అభిమానులకు పంచారు. జిలేబి కొనుగోలు చేసిన ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ అందరికీ తృప్తిగా పంచారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసి విశాల శ్రవణ్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు గూడ వీరశం, జగదీశ్వరప్ప, సురేష్ రెడ్డి, పల్లె ఆనంద్ కుమార్, అంజయ్య, రాములు, గిరి యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# కొందుర్గులో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌కు నిర్మాణ భూమిపూజ





**● షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేతుల మీదుగా ప్రత్యేక పూజలు ● రూ. 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి శ్రీకారం ● 5వ తరగతి నుంచి 12వ తరగతి వరకు విద్యార్థులకు అవకాశం**

**తొలి అక్షరం/కొందుర్గు,ఆగస్టు 23:** పేద, మద్య తరగతి విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి విద్యను అందించాలనే లక్ష్యంతో సీఎం రేవంత్‌రెడ్డి చేస్తున్న ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటులో భాగంగా రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గ కొందూరు మండలంలో అవకాశం లభించింది. స్వయాన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఎమ్మెల్యే శంకర్ నేతృత్వంలో గతంలో ఇక్కడ శంకుస్థాపన చేశారు. శనివారం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేతుల మీదుగా నిర్మాణం కోసం తొలి భూమి పూజ కార్యక్రమాలను చేపట్టారు. వేద మంత్రాల సాక్షిగా పూజలు నిర్వహించారు. ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గానికి ఒకటి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఇందులో భాగంగా ఇప్పటికే మొదటి విడత కింద రాష్ట్రంలో 19 ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ పనులను ప్రభుత్వం ప్రారంభించగా, రెండో విడత కింద రాష్ట్ర వ్యాప్తంగా 26 రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేయనున్నారు. షాద్ నగర్ నియోజకవర్గంలో ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌ను మంజూరు చేస్తూ ప్రభుత్వం జీవో జారీ చేసింది. ఈ స్కూల్ మంజూరుతో పేద, మ ధ్య తరగతి విద్యార్థులకు కార్పొరేట్, అంతర్జాతీయ స్థాయి విద్య అందనుంది. సుమారు రూ.200 కోట్ల నిధులతో త్వరలోనే స్కూల్ నిర్మాణ పనులు చేపట్టబోతున్నారు. 5వ తరగతి నుంచి 12వ తరగతి వరకు విద్యార్థులకు అవకాశం కల్పిస్తున్నారు.

# స్కూల్‌కి వెళ్లాలంటే పొలం గట్లపై పిల్లల నడక



**బడి దారికి పరిష్కారం చూపిన (డిఎస్ఎఫ్ఐ) జాతీయ అధ్యక్షుడు డాక్టర్ వివేక్**

**తోలి అక్షరం/మరిపెడ ఆగస్టు 23:** మరిపెడ మండలం ఎల్లంపేట శివారు మంచ్య తండా ప్రాథమిక పాఠశాలలో దాదాపుగా ఒక 30 మంది స్కూల్ పిల్లలు స్కూల్ కి వెళ్లడానికి దారి లేక చాలా ఇబ్బంది పడుతున్నారు అనే విషయాన్ని మరిపెడ మండల కేంద్రానికి చెందినటువంటి టీం డాక్టర్ వివేక్ (డిఎస్ఎఫ్ఐ) మరిపెడ మండల అధ్యక్షులు ప్రవీణ్ శ్రీశైలం ద్వారా విషయం తెలుసుకున్న డి ఎస్ ఎఫ్ ఐ జాతీయ కన్వీనర్ డాక్టర్ వివేక్ వెంటనే ఆ గ్రామాన్ని సందర్శించి రైతులతో మాట్లాడి బడి దారికి మార్గం చూపించారు ప్రాథమిక పాఠశాలలో దాదాపు 22 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్న తరుణంలో వారికి పాఠశాలకు రావడానికి మార్గం లేక అనేక అవస్థలు పడుతున్నారని వారి బాధలు అర్థం చేసుకొని వారికి అనుకూలంగా స్పందించారు పొలం గట్టే విద్యార్థులకు దారిగా మారిందని ం వర్షం వస్తే పిల్లలు కింద పడిపోయే ప్రమాదం ఉందని తెలిపారు అక్కడ ఉన్న రైతులతో మాట్లాడి 4 ఫీట్ల రోడ్డును ఇవ్వాలని కోరగా రైతులు అంగీకరించారు. అదే సమయంలో జిల్లా విద్యాశాఖ అధికారి DEO రవీందర్ రెడ్డి తో మాట్లాడి తక్షణమే ఆ పాఠశాలకు రోడ్డు శాంక్షన్ చేయాలని కోరగా, డీఈవో సానుకూలంగా స్పందించి కలెక్టర్ తో మాట్లాడి కచ్చితంగా సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో డాక్టర్ వివేక్ వారి తో పాటు మరిపెడ మండల ఇన్చార్జిలు ప్రవీణ్ కుమార్ శ్రీశైలం మరియుసంఘం రాష్ట్ర అధ్యక్షులు బుర్ర వీరభద్రం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెలోత్ సాయికుమార్, రాష్ట్ర కోశాధికారి గుగులోతు సూర్యప్రకాష్, కోర్ కమిటీ సభ్యులు ఎర్ర దిలీప్, డాక్టర్ వివేక్ వ్యక్తిగత సహాయకుడు శివ వర్మ, డిఎస్ఎఫ్ఐ నేతలు రమేష్,ఎర్ర నితీష్, లేవి జియాన్ చరణ్,మురళి,విష్ణు,సాయి,కిరణ్ తదితరులు పాల్గొన్నారు......



# మెలోడీ కోసం మైసూరుకి?

ఆర్ఆర్ఆర్ తర్వాత గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ ఎన్నో అంచనాలు పెట్టుకుని శంకర్ తో గేమ్ ఛేంజర్ సినిమా చేస్తే అది కాస్తా డిజాస్టర్ గా నిలిచింది. దీంతో తన ఆశలన్నింటినీ తన తర్వాతి సినిమాగా వస్తోన్న పెద్ది పైనే పెట్టుకున్నారు చరణ్. సుకుమార్ శిష్యుడు, ఉప్పెన ఫేమ్ బుచ్చిబాబు సాన ఈ పెద్ది సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమా అనౌన్స్‌మెంట్ నుంచే భారీ అంచనాలను ఏర్పరచుకుంది. పెద్దితో బుచ్చిబాబు భారీ ప్లాన్ విలేజ్ బ్యాక్ డ్రాప్ స్పోర్ట్స్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ సినిమా కోసం చరణ్ చాలా కష్టపడుతున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా పెద్ది కోసం మేకోవర్ అవుతున్నారు చరణ్. సినిమాపై ఉన్న అంచనాలను ఏ మాత్రం తీసిపోకుండా ఈ సినిమాను రూపొందిస్తున్న బుచ్చిబాబు, ఈ మూవీతో నెక్ట్స్ లెవెల్ సక్సెస్ ను అందుకోవాలని ప్లాన్ చేశారు. పెద్ది ఫస్ట్ షాట్ కు సూపర్ రెస్పాన్స్ ఆల్రెడీ పెద్ది నుంచి ఫస్ట్ షాట్ రూపంలో ఓ చిన్న గ్లింప్స్ ను మేకర్స్ రిలీజ్ చేయగా దానికి పాన్ ఇండియా స్థాయిలో గుర్తింపు వచ్చింది. ఈ సినిమా గురించి ఇప్పటికే చాలా మంది ప్రముఖులు ఎంతో గొప్పగా చెప్పారు. ఒక్క సిట్టింగ్ లోనే తాను సినిమాను ఓకే చేశానని కన్నడ స్టార్ హీరో పునీత్ రాజ్‌కుమార్ చెప్పగా, పెద్ది కథ తననెంతో ఎగ్జైట్ చేసిందని, ఆ ఎగ్జైట్మెంటే తనను ఈ సినిమా చేసేలా చేస్తుందని ఏఆర్ రెహమాన్ చెప్పారు. శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమా షూటింగ్ కు సంబంధించి ఓ అప్డేట్ వినిపిస్తోంది. పెద్ది సినిమాలోని ఓ సాంగ్ ను మేకర్స్ మైసూరులో ప్లాన్ చేస్తున్నారని, ఆగస్ట్ 26 లేదా 27 నుంచి ఆ సాంగ్ ను తెరకెక్కించే అవకాశాలున్నట్టు తెలుస్తోంది. ఈ సాంగ్ రామ్ చరణ్, జాన్వీ కపూర్ పై తెరకెక్కించనున్నారట. వీలైనంత త్వరగా సినిమాను పూర్తి చేసి, వచ్చే ఏడాది మార్చిలో పెద్దిని ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు బుచ్చిబాబు



# సస్పెన్స్ థ్రిల్లర్ 'త్రిశెంకినీ'



%ఎన్.బి.జె. ప్రొడక్షన్స్ బ్యానర్‌పై నిర్మాత ఎన్.బిక్కునాథ్ నాయక్ నిర్మిస్తున్న సినిమా త్రిశెంకినీ. ఈ చిత్రంలో ప్రధాన పాత్రలో నటిస్తూ దర్శకత్వం వహిస్తున్నారు రంజిత్ కుమార్. పలువురు నూతన నటీనటులు ఈ చిత్రంలో కీలక పాత్రల్లో కనిపించనున్నారు. శుక్రవారం మెగాస్టార్ చిరంజీవి పుట్టిన రోజు సందర్భంగా ఈ సినిమా టైటిల్ లాంచ్ కార్యక్రమం హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్ లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ హాస్య నటుడు బాబు మోహన్ అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నటుడు బాబుమోహన్ మాట్లాడుతూ "మెగాస్టార్ బర్త్ డే సందర్భంగా త్రిశెంకినీ సినిమా టైటిల్ లాంచ్ చేసుకోవడం సంతోషంగా ఉంది. మెగాస్టార్ చిరంజీవి అన్నగారి మీద దేవుడు ఎంత ఆశీర్వాదం చూపించాడో, అంతే ఈ సినిమా మీద, మీ మీద చూపించాలని కోరుతున్నా"అని అన్నారు. నిర్మాత ఎన్. బిక్కునాథ్ నాయక్ మాట్లాడుతూ సస్పెన్స్ థ్రిల్లర్ జానర్‌లో ఓ సరికొత్త మూవీ చేశామని తెలిపారు. నటుడు, దర్శకుడు రంజిత్ కుమార్ మాట్లాడుతూ "ఈ చిత్రంలో జై జై మెగాస్టార్ అనే పాట రూపొందించాం. ఆ పాట మెగాభిమానులు ఎవరైనా ఉపయోగించుకోవచ్చు. కాపీ రైట్ లేదు. మీ అందరి ఆశీర్వాదంతో మా సినిమా మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నా"అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డా.రాజేంద్రతో పాటు చిత్ర బృందం పాల్గొంది.



# రిజల్ట్ తో సంబంధం లేకుండా ఛాన్సులు

: కొంతమందికి ఎంత కష్టపడినా అవకాశాలు, సక్సెస్ అనేవి దరిచేరవు. కానీ కొంతమందికి మాత్రం కంటెంట్ తో సంబంధం లేకుండా ఛాన్సులు వస్తుంటాయి. అలాంటి వారిలో కోలీవుడ్ డైరెక్టర్ లోకేష్ కనగరాజ్ కూడా ఒకరు. మా నగరం సినిమాతో డైరెక్టర్ గా సక్సెస్ అయిన లోకేష్, కార్తీతో ఖైదీ సినిమా చేసి విపరీతమైన క్రేజ్ ను సంపాదించుకున్నారు. ఖైదీతో మంచి సక్సెస్ ఖైదీ సక్సెస్ చూసి ఏకంగా దళపతి విజయ్‌నే లోకేష్‌కు ఛాన్స్ ఇచ్చారు. విజయ్ తో మాస్టర్ సినిమా చేసి యావరేజ్ అనిపించుకున్న లోకేష్, ఈ సారి ఇంకాస్త పెద్ద ఛాన్సును కమల్ హాసన్ రూపంలో అందుకున్నారు. కమల్ తో లోకేష్ చేసిన విక్రమ్ సినిమా చాలా భారీ సక్సెస్ అవడంతో మరోసారి లోకేష్ ను నమ్మి విజయ్ అవకాశమిచ్చారు. ఈ సారి విజయ్ హీరోగా లియో సినిమా చేశారు లోకేష్. అంచనాలను కూల్చేసిన కూలీ భారీ అంచనాలతో వచ్చిన లియో కూడా మాస్టర్ లాగానే అనుకున్న స్థాయి కంటెంట్ ను అందించలేకపోయింది. అయినప్పటికీ లోకేష్ కు ఛాన్సులకేమీ కొదువలేదు. ఈ సారి ఏకంగా సూపర్ స్టార్ రజినీకాంత్ ను లైన్ లో పెట్టి భారీ స్టార్ క్యాస్టింగ్ తో కూలీ సినిమా చేశారు. రిలీజ్ కు ముందు భారీ అంచనాలున్న ఈ సినిమా కూడా రిలీజయ్యాక బాక్సాఫీస్ వద్ద బోల్తా పడింది. కూలీ సినిమా ఆశించిన ఫలితాన్ని అందుకోలేకపోయినప్పటికీ, ఆ సినిమాతో లోకేష్ పలు విమర్శలకు గురవుతున్నప్పటికీ ఆయన వరుస సినిమాలను లైన్ లో పెట్టారు. అందులో భాగంగానే కమల్ హాసన్, రజినీకాంత్ ఇద్దరితో ఓ మల్టీస్టారర్ ను ప్లాన్ చేస్తున్నారు లోకేష్. దాంతో పాటూ కార్తీతో ఖైదీ2 ఉండనే ఉంది. సూర్యతో రోలెక్స్ మరియు కమల్ హాసన్ తో విక్రమ్2, ఇవి కాకుండా బాలీవుడ్ స్టార్ ఆమిర్ ఖాన్ తో ఓ సూపర్ హీరో ఫిల్మ్ ను కూడా లోకేష్ అనౌన్స్ చేసిన విషయం తెలిసిందే. ఇవి కాకుండా ఇండియన్ సినిమాలోని పలువురు స్టార్ హీరోలతో లోకేష్ సంప్రదింపులు జరుపుతున్నారని, టాలీవుడ్ అగ్ర నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ కూడా లోకేష్ కు భారీ మొత్తంలో అడ్వాన్సులు ఇచ్చిందని అంటున్నారు. ఏదేమైనా గత రెండు సినిమాలుగా కంటెంట్ పరంగా చెప్పుకోదగ్గ సక్సెస్ లేకపోయినా స్టార్ హీరోలు మాత్రం లోకేష్ కు ఛాన్సులు ఇస్తూనే ఉన్నారు. మరి లోకేష్ అంతగా ఏం చెప్పి హీరోలను ఒప్పిస్తున్నారనేది తెలీదు.



# అనుష్క.. భలే ఛాన్సులే

తెలుగులో హీరోలతో సమానంగా స్టార్ ఇమేజ్, మార్కెట్ సంపాదించిన కథానాయికల్లో అనుష్క ఒకరు. అరుంధతి, రుద్రమదేవి, భాగమతి లాంటి లేడీ ఓరియెంటెడ్ సినిమాలతో ఆమె రేపిన సంచలనాల గురించి ఎంత చెప్పినా తక్కువే. ఐతే 'బాహుబలి' తర్వాత అనుష్క ఇంతకుముందులా రెగ్యులర్‌గా సినిమాలు చేయట్లేదు. కొన్నేళ్ల గ్యాప్ తర్వాత 'మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి' చిత్రంతో పలకరించిన ఆమెకు మంచి విజయమే దక్కింది. కానీ మళ్లీ గ్యాప్ తప్పలేదు. ఇప్పుడు ఆమె నుంచి 'ఘాటి' అనే ఇంటెన్స్ మూవీ రాబోతోంది. విలక్షణ దర్శకుడు క్రిష్ డైరెక్ట్ చేసిన చిత్రమిది. ఈ సినిమా ఎప్పుడో ర్గావాల్సింది. ఆలస్యమై సెప్టెంబరు 5న ప్రేక్షకులను పలకరించడానికి సిద్ధమైంది. ఐతే కొంచెం లేటైనప్పటికీ.. ఈ సినిమాకు మంచి టైమింగే కుదిరింది. 'మిరాయ్' లాంటి క్రేజీ మూవీతో పోటీ పడాల్సిన సినిమాకు కాస్తా సోలో డేట్ ఖరారైంది. సెప్టెంబరు 5కే అనుకున్న 'మిరాయ్' వాయిదా పడిపోయింది. అధికారిక ప్రకటన రావాల్సి ఉన్నా.. ఈ సినిమా పోటీ నుంచి తప్పుకుందన్నది స్పష్టం. ముందు వారం రావాల్సిన మాస్ రాజా రవితేజ చిత్రం 'మాస్ జాతర' కూడా వాయిదా పడింది. ఇండిపెండెన్స్ డే వీకెండ్ చిత్రాలు వార్-2, కూలీ ఆల్రెడీ డౌన్ అయిపోయాయి. 'ఘాటి' వచ్చే సమయానికి బాక్సాఫీస్ ఖాళీగా ఉంటుంది. ఇంత అనుకూల వాతావరణం 'ఘాటి'కి బ్గాగా ప్లస్ అవుతుందనడంలో సందేహం లేదు. ట్రైలర్ చూస్తే 'ఘాటి' బలమైన కంటెంట్ ఉన్న సినిమాలాగే కనిపిస్తోంది. క్రిష్ దర్శకత్వ ప్రతిభకు, అనుష్క స్టార్ పవర్ తోడైతే.. ఈ సినిమా బాక్సాఫీస్ దగ్గర అద్భుతాలు చేయడానికి అవకాశముంది. మరి ఈ గోల్డెన్ ఛాన్స్‌ను 'ఘాటి' ఎంతమేర ఉపయోగించుకుంటుందో చూడాలి.



# బ్యూటీఫుల్ లవ్ సాంగ్

హీరో నారా రోహిత్ మైల్ స్టోన్ 20వ మూవీ 'సుందరకాండ'. నూతన దర్శకుడు వెంకటేష్ నిమ్మలపూడి దర్శకత్వం వహిస్తున్నారు. సందీప్ పిక్చర్ ప్యాలెస్ బ్యానర్‌పై సంతోష్ చిన్నపొల్ల, గౌతమ్ రెడ్డి, రాకేష్ మహంకాళి నిర్మిస్తున్నారు. ఇప్పటికే టీజర్, ట్రైలర్, పాటలు మంచి అంచనాలు సృష్టించాయి. శుక్రవారం మేకర్స్ ఈ సిని మా నుండి డియర్ ఐరా సాంగ్‌ని రిలీజ్ చేశారు. లియాన్ జేమ్స్ డియర్ ఐరాని బ్యూటీఫుల్ లవ్ సాంగ్ గా కంపోజ్ చేశారు.శ్రీ హర్ష ఈమని రాసిన లిరిక్స్ లీడ్ పెయిర్ ఎమోషన్ని అద్భుతంగా చూపించాయి. లియోన్ జేమ్స్, కీర్తన వైద్యనాథన్ గాత్రాలు సాంగ్ ని మరింత లవ్లీగా మార్చాయి. ఈ సాంగ్ లో లీడ్ పెయిర్ కెమిస్ట్రీ చాలా ఫ్రెష్‌గా వుంది. ఈ పాటలో హీరో, హీరోయిన్‌లు నారా రోహిత్, వృతి వాఘాని అలరించారు. ఈ సాంగ్ ఇన్స్టంట్‌గా కనెక్ట్ అయి సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోం ది. ఆగస్ట్ 27న ఈ సినిమా గ్రాండ్ గా రిలీజ్ కానుంది.